
నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
సోమవారం
15-7-2024
పేజీలు 6
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం


# భక్తులుకు కనువిందు చేస్తున్న జగన్నాధుడు





### -పరశురామ అవతారంలో దర్శనం -భక్త కోటి పరవశము -సందడిగా ఉత్సవము

**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** లోకానికి వెలుగులు ప్రసాదించే ఆ జగన్నాధస్వామి తన దివ్య అవతారాల తో భక్తులు కు కనువిందు చేస్తున్నారు. ఇక అవతారాల్లో భాగంగా విష్ణు మూర్తి ఆరవ అవతారం అయిన పరశురామ అవతారంలో జగన్నాధ స్వామి ని దర్శించుకున్న లక్షలాది మంది భక్తులు పరవశించి పోయారు. దక్షిణ నియోజకవర్గం పరిధి 35 వార్డు టర్నర్ సత్రం కళ్యాణ మండపంలో జరుగుతున్న శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్రలో భాగంగా శ్రీ స్వామి వారు పరశురామ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ స్వామి వారిని దర్శించుకునేందుకు మిగతా 2లో

# విశాఖలో 15న కమలం రెపరెపలు

### -బీజేపీ నేతలకు అభినందన సభ -ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థుల రాక -ఏర్పాట్లు ముమ్మరం చేసిన విశాఖ పార్టీ నేతలు

**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** విశాఖలో సోమవారం 'కమలం' రెపరెపలు కనిపించనున్నాయి. ఏపీలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ నేతలకు అభినందన సభ ఏర్పాటు చేశారు. భారతీయ జనతా పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అభినందన సభ సోమవారం సాయంత్రం 4గంటలకు పోర్టు సాగరమాల కన్వెన్షన్ హాల్‌లో బ్రహ్మండగా నిర్వహించేందుకు ఆ పార్టీ నేతలు యోచిస్తున్నారు. కేంద్ర ఉక్కు, పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు. శ్రీనివాస వర్మ, ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి. పురంధేశ్వరి, అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం. రమేష్, విశాఖ నార్త్ ఎమ్మెల్యే పెనుమత్స. విష్ణు కుమార్ రాజు, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వర్ రావు (ఎన్ఈఆర్) తదితరులకు పార్టీ తరఫున, పౌరుల తరఫున ఘనంగా సత్కరించనున్నారు. కార్యక్రమానికి బీజేపీ కార్యకర్తలతో పాటు పార్టీలోని వివిధ వివిధ స్థాయి నాయకులంతా హాజరు కావాలని ఇప్పటికే ఆ పార్టీ విశాఖ నేతలు పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే సోమవారం ఉదయం 10గంటలకు జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి వైజాగ్ ఎయిర్‌పోర్టు వరకు ఓపెన్ టాప్ వాహనం బయల్దేరుతుందని, విశాఖ విచ్చేస్తున్న నేతలకు ఘనంగా స్వాగతం పలుకుతామని ఆ పార్టీ నేతలు తెలిపారు. అనంతరం విశాఖ ఎయిర్ పోర్టు నుంచి ర్యాలీగా బీజేపీ నగర పార్టీ కార్యాలయం వరకు చేరుకుంటారన్నారు.

# వైసిపి నేతలు భూ ఆక్రమణలపై ఫైల్స్ సిద్ధం

### -విశాఖలో దారుణంగా భూ అక్రమణలు -వాటి లెక్కలన్నీ తీస్తున్నా -మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** విశాఖ వైకాపా నేతల భూ అక్రమాలు మీద ప్రభుత్వం దృష్టి పెట్టిందని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆయన ఇంట్లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా నేతలు ఎవ్వరెవ్వరు ఈ భూఅక్రమాలు చేశారో వారిపై నివేదికలు తయారు చేస్తున్నామన్నారు. ఈ భూ కుంభకోణాలన్నింటినీ వైజాగ్ ఫైల్స్ గా ఒక రిపోర్ట్ తయారు చేస్తామని వెల్లడించారు. సింహాచలంలో పంచ గ్రామాల సమస్య తీరుస్తామని అలాగే బి అర్ టి ఎస్ రోడ్డు సమస్య కూడా ఉందన్నారు. వాటన్నింటినీ త్వరలో పరిష్కరించి టి డి అర్ సమస్య కూడా లేకుండా చేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం 30రోజుల్లో 30 మంచి పనులు చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకా భోగాపురం ఎయిర్ పోర్ట్ పనులు వేగవంతం అయ్యేలా పనులు మొదలు పెట్టామని చెప్పారు.



అలాగే నత్తనడకన సాగుతున్న పోలవరం పనులు వేగవంతం అయ్యాయని చెప్పారు. సింహాచలం గిరి ప్రదక్షిణపై ఎల్లుండి సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఐదేళ్ళలో విశాఖ ఉక్కు లో కార్మికులు బితుకు బితుకు మంటూ రోజులు గడిపారని, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి స్వయంగా వచ్చి ఉక్కు సమస్య పై సమీక్ష జరిపి కార్మికులకు భరోసా మిగతా 2లో

# నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం

### -ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేస్తాం -రాష్ట్ర గిరిజన, స్త్రీశిశు సంక్షేమ శాఖా మంత్రి సంధ్యారాణి -ఆసుపత్రిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

**విజయనగరం బ్యూరో, జూలై 14, మేజర్‌న్యూస్:** బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి భరోసా ఇచ్చారు. అత్యాచారానికి గురైన శిశువు కుటుంబాన్ని ఘోషా ఆసుపత్రిలో ఆదివారం ఆమె పరామర్శించారు. బాలికకు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను ఆరా తీశారు. శిశువు కు మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యులను ఆదేశించారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలా అండగా ఉంటామని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. అనంతరం మంత్రి సంధ్యారాణి మీడియాతో మాట్లాడుతూ బాధిత శిశువు కుటుంబానికి అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రకటించారు. చట్టపరంగా అందాల్సిన ఆర్థిక సాయాన్ని వెంటనే అందిస్తామన్నారు. నిందితుడిని వీలైనంత త్వరగా, కఠినంగా శిక్షించేందుకు ఫాస్ట్



ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఐదు నెలల శిశువు పై అత్యాచారానికి ఒడిగట్టిన ఇటువంటి మానవ మృగాలకు, కనీసం మిగతా 2లో

# యువత పెడదోవ పట్టకుండా ఉపాధి అవకాశాలు

### -వెస్ట్ ఏసీపీ అన్నెపు నరసింహామూర్తి -పెందుర్తిలో పోలీసుల కార్డెన్ సెర్చ్



**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** పెడదారిన పడుతున్న యువతకు స్కిల్ డెవలెప్‌మెంట్ విభాగం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని వెస్ట్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి పేర్కొన్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ ఆదేశాల మేరకు సీఐలు రామకృష్ణ, సురేష్, సిబ్బందితో కలిసి ఆయన పెందుర్తి జేఎన్ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పెందుర్తితో పాటు గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని అనుమానితులున్న ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. సరైన పత్రాలు లేని 15ద్విచక్ర వాహనాల్ని స్వాధీనం చేసుకున్నారు. విశాఖ నగరాన్ని ప్రశాంతంగా ఉంచాలనే ఉద్దేశ్యంతోనే ఆకస్మిక తనిఖీలు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

# పురంధేశ్వరికి ఘన స్వాగతం



**విశాఖపట్నం, జూలై 14, మేజర్ న్యూస్:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురా లు దగ్గుబాటి పురంధేశ్వరికి విశాఖలో ఘన స్వాగతం లభించింది. రాజమండ్రి ఎంపీగా విజయం సాధించిన తర్వాత మొదటి సారిగా విశాఖకు విచ్చేసిన ఆమెకు విశాఖ విమానాశ్రయంలో నగరానికి చెందిన బీజేపీ నేతలు ఘనంగా మిగతా 2లో

# 'గ్రేటర్'లో పక్కాగా అవినీతి 'ప్లానింగ్'!

### -జోన్-3లో ఎటుచూసినా తెరచాటున అక్రమ నిర్మాణాలే -అక్రమ నిర్మాణాలకు 'సున్నం'తో మేకాప్..! -నిర్మాణంలో వుండగానే భవనాలకు రంగులు -అక్కయ్యపాలెం, రామాటాకీస్ సమీపంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు -అధికారుల ముడుపుల మత్తులో అక్రమ లీలలెన్నో!



రామాటాకీస్, రెడ్డి ఆస్పత్రి వెనుక అక్రమ నిర్మాణం

**(మేజర్‌న్యూస్-విశాఖపట్నం)**

'గ్రేటర్' విశాఖలో అక్రమ నిర్మాణాల జోరు మరింత పెరిగింది. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి. రాజకీయ, అధికార పార్టీ అండదండలతో ఈ నిర్మాణాలు ఊపందుకున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ సిబ్బంది అండదండలతో.. ఓ పక్క తెర మాటున అక్రమ నిర్మాణా లు... మరోపక్క నిర్మాణంలో వుండగానే రంగులతో మేకాప్ చేసేయడంతో కనిపిస్తోంది. టౌన్ ప్లానింగ్ యంత్రాంగం అండ దండలతో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నా.. ఉన్నత యం త్రాంగం ఇక్కడ కన్నెత్తికూడా చూడడం లేదు. ఎటువంటి అనుమతులు లేకుండా అదన పు అంతస్తులు నిర్మిస్తున్నా... భవన నిర్మాణదారులు అందిం చే అవినీతి సోమ్ములతో టౌన్ ప్లానింగ్‌లో కొందరు జోనల్ అధికారులు బాగానే ఎంజా య్ చేస్తున్నట్టు తెలుస్తోంది. మరోపక్క రాజకీయ నేతల వత్తిడితో ఈ నిర్మాణాలు జరుగుతున్నాయని కొత్త భాష్యం చెప్పడం టౌన్‌ప్లానింగ్‌లోని కొందరికి పరిపాటిగా మారిపోయింది. 'మామూళ్లు' మత్తులో జోగుతున్న సిబ్బంది అనధికార కట్టడాలను ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణ లు వినిపిస్తున్నాయి. 'దోచుకు న్నోడికి దోచుకున్నంత' అన్న చందంగా 'గ్రేటర్' జోన్-3లో మిగతా 2లో



మహారాణి పార్లర్ ఎదుట నిర్మించిన అక్రమ నిర్మాణం

# పోలీసులకు అండగా ప్రభుత్వం

### -హోంమంత్రి వంగలపూడి అనిత -కానిస్టేబుల్‌ను పరామర్శించిన సీపీ బాగ్చి



**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** పోలీసులకు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. పోలీస్ పికెట్‌నందు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ ఎస్. అప్పారావుపై శనివారం ఓ వ్యక్తి గంజాయి మత్తులో దాడి చేశాడు. ఈ దాడి చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకునే క్రమంలో కానిస్టేబుల్ గాయాలపాలయ్యాడు. వెంటనే కానిస్టేబుల్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంగర్భంగా సంఘటన విషయం తెలుసుకున్న హెూం మంత్రి అనిత ఆస్పత్రికి వెళ్లి పోలీసును మిగతా 2లో

## ప్రతిభావంతుల్ని గుర్తించేందుకు

# గ్రామీణ ప్రాంతాల్లో మ్యాచ్‌లు నిర్వహిస్తాం

### -ఫ్రాంచైజీ, పల్సస్ గ్రూప్ సంస్థల సీఈవో శ్రీనుబాబు గేదెల -ఆల్ రౌండ్ ప్రతిభతో ఏపీఎల్ సీజన్-3లో వైజాగ్ వారియర్స్ విజయం




**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** ప్రతిభావంతుల్ని గుర్తించేందుకు గ్రామీణ ప్రాంతాల్లోనూ క్రికెట్ మ్యాచ్‌ల్ని నిర్వహిస్తామని ఏపీఎల్ సీజన్-3లో వైజాగ్ వారియర్స్ యజమాని, పల్సస్ గ్రూపు సంస్థల సీఈవో శ్రీనుబాబు గేదెల పేర్కొన్నారు. ఏపీఎల్‌లో ఫైనల్స్‌లో వైజాగ్ వారియర్స్ అద్భుత విజయం సాధించిన నేపథ్యంలో జట్టులోని క్రీడాకారులు, స్పాన్సర్స్‌తో కలిసి ఓ హెూటల్‌లో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ఆల్ రౌండ్ ప్రతిభతో రాణించి ఉత్తరాంధ్రా లయన్స్ జట్టుపై 87పరుగుల భారీ ఆధిక్యంతో గెలిచి ఆ జట్టు కప్పు సాధించిన విషయం తెలిసిందే. తమ జట్టు ఆటగాళ్లు అద్భుత ప్రతిభతో రాణించి ఈ సీజన్ వైజాగ్ వారియర్స్‌దేనని చాటి చెప్పారని కొనియాడారు. విశాఖ బ్రాండ్ ఇమేజీని ఇనుమడిరపజేసిన ఈ గెలుపు విశాఖ పేరుతో సొంతంగా ఐపీఎల్ టీం కల సాకారానికి మిగతా 2లో




# భక్తులుకు కనువిందు చేస్తున్న జగన్నాధుడు

(మొదటి పేజీ తరువాయి)

భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామునుండే స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు దీరారు. సాలిపేట వరకు క్యూ లైన్లు చేరుకున్నాయి. ఆదివారం కావడంతో స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ఫెస్టివల్ ఆఫీసర్, దేవదాయ శాఖ సహాయ కమీషనర్ కె.శిరీష, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టి.రాజగోపాల్ రెడ్డిల పర్యవేక్షణలో ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.శ్రీ ఎంబరుమన్నార్ స్వామి, కోదండరామ స్వామి దేవస్థానంల ఈఓ నీలిమ, శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ కె.గాయత్రి, శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానం ఈఓ రమాబాయిలు రథోత్సవంలో పాల్గొని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించారు.

# వైసిపి నేతలు భూ ఆక్రమణలపై ఫైల్స్ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చేలా మాట్లాడారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సాదా సీదా తీరుగా వ్యవహరిస్తున్నారని ఏ హంగులు ఆర్భాటాలు లేకుండా ప్రజలకు చేరువగా ఉంటూ ప్రజా హర్షం సొంతం చేసుకుంటున్నారని వివరించారు. విశాఖ అభివృద్ధిలో భాగంగా మెట్రో బీచ్ రోడ్ అభివృద్ధి మీద దృష్టి పెట్టామన్నారు. దేవాదాయశాఖ అధికారి శాంతి గతంలో విశాఖ లో పనిచేశారని వారి పైన స్వయంగా ఆమె భర్త ఫిర్యాదు చేశారని , శాంతి పైన కూడా ఫిర్యాదులు ఉన్నాయని ఆమెను ఇప్పటికే సస్పెండ్ చేశారన్నారు. ఆమెపై వచ్చిన ఆరోపణలు పై విజయ సాయి రెడ్డి కూడా స్పందించాల్సి ఉందన్నారు. ఇప్పటికే దేవాదాయశాఖ మీద ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మీద విచారణ జరుగుతోందని, కూటమి ప్రభుత్వం వచ్చినా కొందరు అధికారుల్లో వైసిపి పురిటి వాసనలు ఇంకా పోలేదని చెప్పారు. అన్ని విభాగాల్లో కింద స్థాయి నుంచి అధికారులు మారవలిసిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో భీమిలి టీడీపీ ఇన్చార్జి కోరాడ రాజ బాబు, టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నిందితుడిని కఠినంగా శిక్షిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

బెయిల్ కూడా రాకుండా చూడాలని న్యాయవాదులకు ఆమె విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బాలికలు, మహిళలందరికీ రక్షణ కల్పించేందుకు తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఆ దిశగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారని సంధ్యారాణి తెలిపారు. ఆమె వెంట ఐసిడిఎస్ పిడి బి.శాంతకుమారి, రామభద్రపురం తాసిల్దార్ సులోచనారాణి, ఒన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ప్రతిభావంతుల్ని గుర్తించేందుకు
# గ్రామీణ ప్రాంతాల్లో మ్యాచ్‌లు నిర్వహిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

బాటలు వేస్తుందని శ్రీనుబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఇరగదీసిన హెబ్బర్**

జాతీయ, అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అనుభవమున్న స్థానిక క్రికెటర్లు కేఎస్ భరత్, అశ్విని హెబ్బార్ వైజాగ్ వారియర్స్ విజయంలో కీలక పాత్ర పోషించారని, తమ నాయకత్వ లక్షణాలతో జట్టును విజయ పథంలో నడిపించారని శ్రీనుబాబు ప్రశంసించారు. తమ పిలుపుతో పెద్ద ఎత్తున స్టేడియానికి తరలి వచ్చిన యువత అందించిన మద్దతుతో వైజాగ్ వారియర్స్ ఏపీఎల్ ఫైనల్‌లో విజయ దుందుభి మోగించిందని, అందుకు విశాఖ వాసులకు కృతజ్ఞతలు తెలిపారు. వైజాగ్ వారియర్స్ జట్టుకు ఫ్రాంచైజీగా వ్యవహరించిన లైఫ్ స్పాన్, ఫన్-88, పల్సస్ టీం ఎంపిక నుంచి విజేతగా నిలిపే వరకు క్రియాశీలకంగా వ్యవహరించాయన్నారు. వైజాగ్ వారియర్స్ మరో ఫ్రాంచైజీ లైఫ్ స్పాన్ సీఈవో నరేంద్ర రామ్ నంబుల మాట్లాడుతూ ఇది సమష్టి విజయమని, సౌతాఫ్రికా కోచ్‌కు వెన్నుదన్నుగా నిలిచి, సాగర్ బండారు మెంటార్ షిప్ జట్టును విజయ తీరాలకు చేర్చిందన్నారు. ఇదిలా ఉంటే వచ్చే సీజన్‌లో తామే విజయం సాధించేందుకు ఇప్పటి నుంచే కృషి చేస్తామన్నారు. జట్టు విషయంలో తామేమీ తలదూర్చలేదని, వాళ్ల నిర్ణయాల్ని వాళ్లకే వదిలేశామన్నారు. హెబ్బర్ మాట్లాడుతూ పదేళ్లగా తాను ఎన్నో జట్లతో ప్రాక్టీస్ చేసినప్పటికీ ఈ జట్టు కెప్టెన్ సహకారంతోనే తాను ఈ విజయం సాధించానన్నారు. డైట్, స్లీప్ అంశాల్ని కఠినంగా తీసుకున్నానన్నారు.

# ప్రారంభమైన పాల పోలమ్మ తల్లి సంబరాలు



**సంతబొమ్మాళి, జులై 14, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ గ్రామంలో ఆదివారం కోర్కెలు తీర్చే తల్లి , కొంగు బగారమైన శ్రీ పాల పోలమ్మ గ్రామ దేవత (బల్లోల సంబరం) సందడిగా గ్రామస్తులు , యువత, లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పగటి వేషాలు , సినీ కోలాటం, డీజే డ్యాన్సులతో గ్రామంలో అన్ని వీధుల్లో యువకులు సందడి చేశారు. పోలమ్మ తల్లి ఆలయానికి, అన్ని వీధులలో విద్యుత్ దీపాలంకరణతో అందంగా తీర్చిదిద్దారు. రాత్రికి నరసన్నపేట వారిచే సభ్యుల ఆధ్వర్యంలో బుర్రకథ ఏర్పాటు చేశారు. సోమవారం పగటివేషాలు, శివ పార్వతి, అఘోరాలు నృత్యం, మెగా డాన్స్ నిర్వహించబడునని మంగళవారం తెల్లవారుజాము నుండే పసుపు కుంకుమ, మొక్కుబడులు చెల్లించడం, ముర్రాటలతో ఊరేగింపు, తీర్థప్రసాదములు స్వీకరించడం, పులి వేషాలు, రాత్రికి యువకులచే డీజే ఊరేగింపు వంటి కార్యక్రమాలు జరుపబడునని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో గ్రామపెద్దలు, యువకులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారులు
# రైతులకు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలి

### - వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం
### - రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, జులై 14, మేజర్‌న్యూస్:** వ్యవసాయ అధికారులు, సిబ్బంది పారదర్శకంగా రైతులకు సేవలు అందించాలని, సిబ్బంది క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన ఆదివారం నిమ్మాడ గ్రామంలో వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతుల కోసం అమలు చేస్తున్న గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్ (జీఏపీ) పొలంబడి, భూసార పరిరక్షణ, పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, రాయతీ పై విత్తనాల సరఫరా, గ్రామ స్థాయిలో విత్తనోత్పత్తి, వ్యవసాయ యాంత్రీకరణ, సేంద్రీయ వ్యవసాయం వంటి శాస్త్రీయ అంశాలపై పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి" సాధించే దిశగా రైతులను ముందుకు నడిపించడానికి పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయాధికారులు ఉన్నారు.

# 'గ్రేటర్'లో పక్కాగా అవినీతి 'ప్లానింగ్'!

(మొదటి పేజీ తరువాయి)

కనిపిస్తోంది. ఇక్కడ సిబ్బంది కాసులకు కక్కుర్తిపడి అనుమతుల మాటున అడ్డగోలు నిర్మాణాలకు పచ్చజెండా ఊపుతున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అందరికీ వాటాలు ఇస్తున్నామనే ధీమాతో టౌన్ ప్లానింగ్ విభాగంలో కొందరు.. అక్రమ నిర్మాణాలకు పక్కా ప్లాన్ వేస్తున్నారు. అడ్డదారిలో అనుమతులు ఇచ్చేస్తున్నారనే వాదన కూడా లేకపోలేదు. జోన్-3 పరిధిలో మాత్రం అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందనే ఆరోపణలున్నాయి. అక్రమ నిర్మాణాలను గుర్తించి చర్యలు చేపట్టాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని విమర్శలు లేకపోలేదు.

**అక్రమ నిర్మాణాలెన్నో..!**

జీవీఎంసీ జోన్-3 పరిధిలోని అక్కయ్యపాలెం పరిధి డబుల్‌రోడ్ సమీపంలోని మహారాణి పార్లర్ ఎదుట ప్రాంతం అక్రమ నిర్మాణాలకు అడ్డాగా మారింది. ఈ పార్లర్ ఎదుట వున్న ప్రాంతంలో సుమారు 200 అడుగుల ప్రాంతంలోనే అక్రమ భవన నిర్మాణాల జోరు కనిపిస్తోంది. వేర్వేరు ప్రాంతాల్లో సుమారు ఆరు భవనాల్లో అక్రమ అంతస్తులను నిర్మించి.... అవి కనిపించకుండా, పాత భవనాలు అనే విధంగా నమ్మించేందుకు ఆ భవనాలకు రంగులు(సున్నాలు) సైతం వేసేసినా... టౌన్‌ప్లానింగ్ అధికారులు ప్రేక్షకపాత్ర అవలంభిస్తున్నారు. అక్కయ్యపాలెం, మహారాణి పార్లర్ ఎదుట రెండు భవనాలతో పాటు అదే సమీపంలో వున్న శంఖువానిపాలెం పార్కు పక్కన రెండు భవనాలకు అక్రమంగా నిర్మించి రంగులు వేసేసారు. సచివాలయం-142 పరిధి రామాటాకీస్ సమీపంలోని రెడ్డి ఆస్పత్రి వెనుక వైపు కూడా అక్రమ నిర్మాణం జోరుందుకున్నా... ఏ ఒక్క టౌన్ ప్లానింగ్ సిబ్బంది కూడా అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అవినీతి సోమ్ముల కక్కుర్తితోనే టౌన్ ప్లానింగ్ సిబ్బంది తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్షేత్ర స్థాయిలో వున్న ప్లానింగ్ సెక్రటరీలు కూడా దొరికింది దొరికినట్లు అవినీతి సోమ్ములు దండేసుకుంటున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

# 'స్పెన్సర్స్'లో..అమ్మో బ్రెడ్డు!

### -గడువున్నా పాచిపోయిన సరకు -ప్రశ్నిస్తే నిర్వాహకుల నిర్లక్ష్యం సమాధానం








**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** విశాఖలోని స్వర్ణభారతి స్టేడియం సమీపంలో ఉన్న స్పెన్సర్స్ స్టోర్‌లో ఆహార పదార్థాలు కుళ్లిపోతున్నా, పాడైపోయిన సరకు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇటీవల ఆ స్టోర్‌లో పెట్టిన రొట్టె నాణ్యత దారుణంగా ఉంది. ఇక్కడ విక్రయానికి పెట్టిన బ్రెడ్ స్పెన్సర్స్‌లో తయారైనట్టే నిర్వాహకులు చెబుతున్నారు. ఈ నెల 12న వినియోగదారులు ఆ రొట్టెల్ని కొనుగోలు చేసే సమయంలో వినియోగదారుల హక్కుల సంఘం ప్రతినిధులు, శివ వడ్లమూడి ఆధ్వర్యంలో నడుస్తున్న అప్ సబ్ కీ అవాజ్ సంస్థ ప్రతినిధులు అక్కడకు వచ్చి రొట్టెను పరిశీలించారు. ఆ బ్రెడ్డుపై ముందురోజు తయారైనట్టు తేదీ ఉండగా, ఈనెల 15న గడువు తేదీని ప్రకటిస్తూ రొట్టెపై వివరాలున్నాయి. అయితే ఆ బ్రెడ్డు మాత్రం చూసేందుకు దారుణంగా, పాచిపోయినట్టుగా పాడై ఉంది. దీంతో ఈ సంఘం ప్రతినిధులు వీడియోలు తీసేందుకు ప్రయత్నించగా స్టోర్ నిర్వాహకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. బ్రెడ్డు బానే ఉందని

గడువు కూడా ఉందని చెప్పేందుకు ప్రయత్నం చేశారు. దీంతో వినియోగదారులంతా ఆశ్చర్యపోయారు. పాడైపోయిన బ్రెడ్డును అమ్మకానికి పెట్టారని ఆందోళనకు దిగారు. వాస్తవానికి ఆ దుకాణంపై గతంలోనూ వినియోగదారుల ఫోరంలో కేసు (75/2024) నమోదై ఉంది. అయినా నిర్వాహకుల తీరులో మార్పు రాలేదని ఖాతాదారులు వాపోయారు. అధికారులు దృష్టి సారించి స్పెన్సర్స్‌లో జరుగుతున్న అన్యాయాలపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# కళింగపట్నంలో పూర్వపు విద్యార్థుల ఆత్మకలయక

### ఐదు పదుల వయసు దాటిన ఉరకలేసిన ఉత్సాహం



**అక్కయ్యపాలెం, జులై 14, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం కోకావారి ప్రభుత్వ కళాశాలలో 1984-85 పదో తరగతి పూర్వపు విద్యార్థుల ఆత్మీయక లేక ఆదివారం జరిగినది. 39 ఏళ్ల క్రితం ఒకే స్కూల్లో చదువుకున్న వారంతా ఒకే వేదికపై కలవడంతో వాళ్ల సంతోషానికి హద్దులు లేవు. పాత జ్ఞాపకాలు నెమరి వేసుకుంటూ ఒకరినొకరు యోగక్షేమాలను చర్చించుకున్నారు. ఇదే కళాశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ప్రస్తుతం వివిధ హోదాలలో పలు ప్రాంతాల్లో నివసిస్తున్నారు. తాను చదువుకున్న స్కూలును, స్నేహితులను కలవడానికి ఎంత దూరమైనా లెక్కచేయక వెయ్యి, ప్రయాసాలను పక్కనపెట్టి అందరూ ఒకచోట చేరి ఆనంద డోలుకల్లో మునిగిపోయారు. తొలుత గురువు లను స్మరించుకుంటూ పుష్పగుచ్చాలు , సాలువాతో సన్మానాలు చేశారు.

# విజయనగరం జిల్లాలో పెరుగుతున్న ఫోక్స్ కేసులు

### -ఆందోళనలో తల్లితండ్రులు -రామభద్రపురం మండలంలో ఆరునెలల పసికందు పై అత్యాచారం అమానుషం. సభ్యాసమానికి సిగ్గుచేటు -డిస్ట్రిక్ట్ చైల్డ్ రైట్స్ ఫోరమ్ కన్వీనర్ పి.చిట్టిబాబు

**విజయనగరం కలెక్టరేట్, జూలై 14, మేజర్‌న్యూస్:** విజయనగరం జిల్లా రామభద్రపురం మండలం జన్యవలసలో పసికందుపై అత్యాచారం చేయడాన్ని డిస్ట్రిక్ట్ చైల్డ్ రైట్స్ ఫోరమ్ పి.చిట్టిబాబు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు., నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూన్నామనితెలిపారు. ఇటీవల కాలంలో విజయనగరం జిల్లాలో బాలలపై జరిగే లైంగిక అత్యాచారాలు వేధింపులు రోజు రోజుకు పెరుగుతున్నాయని అందోల్నవ్యక్తం చేశారు.. ఆడపిల్లల తల్లిదండ్రులుకూడా తమ బిడ్డల భద్రత పట్ల ఆందోళన చెందుతున్నారు. ఇదే రామభద్రపురం మండలం లో గతంలో కూడా బాలికలపై లైంగిక వేధింపులు అత్యాచారాలు కేసులు నమోదయ్యాయని ఉదా. కోటశిర్లాం, సిస్టు సీతారాం పురం, కొండ కెంగువ తో పాటు, రొంపల్లి లో బాలిక అమ్మకం వంటి అకృత్యాలు జరిగాయని తెలిపారు. విజయనగరం జిల్లాలో ఒక సంవత్సరానికి సుమారు 50-60 పోక్సో కేసులు నమోదు అవుతున్నాయని పేర్కొన్నారు. విజయనగరం పట్టణం కనపాక లో కన్నతండ్రి అత్యాచారం చేశాడు, భోగాపురం లో 5 ఏళ్ల బాలిక పై యువకుడు అత్యాచారం, ఎస్ కోట లో తాత, స్కూల్ కి వెళ్ళిన బాలకను మంచ%శీ% క్రింది వుంచి అత్యాచారం, ఇదే ఎస్ కోట, బొడ్డవర జంక్షన్ లో స్కూల్ నుండి వస్తున్న బాలికకు లిఫ్ట్ ఇచ్చి ముళ్ల పొదల్లోకి తీసుకెళ్ళి అత్యాచారం దురదృష్టకర సంఘటనలు జరిగాయని తెలిపారు. రాష్ట్ర వ్యాపితంగా ఇటువంటి సంఘటనలు చోటుచేసు కొంటున్నాయని పేర్కొన్నారు మొన్న అనకాపల్లి,అంతకుముందు కర్నూలు ఇలా రాష్ట్రమంతా ఒళు ్ళ గగుర్పాటు కలిగించే సంఘటనలే. తల్లిదండ్రుల్లో ఆందోళన పెరుగిపోతుంది. కావున తల్లిదండ్రులకు, బాలలకు భరోసాను కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై, జిల్లా యంత్రాంగం ఉందని తెలిపారు రామభద్రపురం బాధితురాలకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా బాలికకు కావలసిన భద్రతా చర్యలు చేపట్టడం, నిందితులకు శిక్ష పడేలా న్యాయపరమైన సహాయాన్ని అందించేందుకు కావలసిన సహకారాన్ని



అందించడం వంటి చర్యలు తక్షణమే తీసుకోవడం తీసుకోవాలని, పొక్సో కేసులు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, లైంగిక వేధింపుల నుండి రక్షణ నిమిత్తం చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు , పోక్సో కేసులు పై నిర్దిష్ట సమీక్షలు,అధ్యయనాలు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ నివేదికను తక్షణమే అందించి రాష్ట్రవ్యాప్తంగా నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. తల్లిదండ్రుల భాదలను అర్థం చేసుకొని, బాలలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు చర్యలను తీసుకోవాలని కోరుతున్నామన్నారు

# పురంధేశ్వరికి ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

స్వాగతం పలికారు. బీజేపీ నగర అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ బాల రాజేశ్వర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేంద్ర, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ కేశవ కాంత్ సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సుజాతరాజ్, అనకాపల్లి ఇన్చార్జి ప్రకాష్ రెడ్డి, జి సి నాయుడు, ఇతర నాయకులు కలిసి సాధరంగా ఆమెకు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# పోలీసులకు అండగా ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధుల్లో ఉన్న పోలీసులు ఆత్మస్థైర్యంతో పని చేయాలన్నారు. కానిస్టేబుల్ అప్పారావు కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. గత అర్ధరాత్రి మూడవ పట్టణ పోలీసు స్టేషన్ కు చెందిన కానిస్టేబుల్ ఎస్.అప్పా రావు చిన వాల్తేరు ప్రాంతములో ఏర్పాటు చేసిన పికెట్ నందు విధులు నిర్వహిస్తున్నాడు. నగరంలోని ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ను ఆదివారం సీపీ డా.శంఖబ్రాత బాగ్చి పరామర్శించారు. కానిస్టేబుల్ కు గాయాలు తగిలిన తీరు, వాటి నుండి పూర్తిగా కోలుకునేందుకు పట్టే సమయం తెలుసుకున్నారు, మెడికల్ రిపోర్టులు పరిశీలించారు, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అప్పారావు పూర్తి గా కోలుకునేంత వరకూ పూర్తి బాధ్యత పోలీసు శాఖ తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. ఏపీలో గంజాయి,డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు.

# 'బీఅండ్‌జీ' జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నాగలక్ష్మి కుమారి

**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** బీఅండ్‌జీ మానవ హక్కుల సంఘం, అవినీతి నిరోధక సంఘ విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా నాగలక్ష్మి కుమారి ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం జాతీయ కార్యవర్గం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ జిల్లా మహిళా బృందాన్ని సమర్థవంతంగా నడిపించిన లక్ష్మికి టౌన్ మెంబర్ నుంచి జిల్లా చైర్మన్‌గా యాజమాన్య నిర్వాహకులు గుర్తించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ తనపై మరింత బాధ్యత మోపారన్నారు. సంఘం జాతీయ అధ్యక్షులు గుండా రెడ్డి మల్లికార్జున రెడ్డికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉంటే నాగ లక్ష్మి కుమారి నియామకం పట్ల ఆ సంఘం జాతీయ కార్యాలయంతో పాటు సహచర సభ్యులంతా అభినందించారు.

# జీవీఎంసీలో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

### -నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి
### -జి.వి.ఎం.సి అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్



**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" జులై 15వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మరియు జివిఎంసి అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి,ఇంజనీరింగ్ మొదలగు విభాగాలకు సంబంధించిన సమస్యలను నగర ప్రజలు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరచుకోవచ్చునని నగర ప్రజలకు ఒక ప్రకటన ద్వారా వారు తెలిపారు.



## బాధిత చిన్నారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్య సిబ్బందికి కమిషన్ ఆదేశాలు

**కేసలి అప్పారావు**

**విజయనగరం బ్యూరో, జూలై 14, మేజర్‌న్యూస్:** రామభద్ర పురం చిన్నారి పై జరిగిన అత్యాచార సంఘటనపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు ధ్రిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాలికకు అందుతున్న వైద్యసేవలు పై ఆరా తీశారు. బాధిత చిన్నారి ఆరోగ్య పరిస్థితి పై ఘోషాసుపత్రి పర్యవేక్షణ అధికారిని డా.అరుణ శుభ శ్రీ తో మాట్లాడి బాలికకు మెరుగైన చికిత్స అందించాలని ఆదేశాలు జారీచేసారు. రామాబాద్రపురం పోలీసు అధికారులు తో కూడా జరిగిన సంఘటన పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అందరికీ సంబంధిత అధికారులతో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నా ఇంకా ఇటువంటి అత్యాచార ఘటనలు, లైంగిక వేదింపులు జరగడం దురదృష్టకరమని విచారం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్లు మరియు డ్రగ్స్ వలన చెడు స్నేహాలు,దురలవాట్లుకు బానిసై కొంతమంది ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు కు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు పునరావృతం కాకుండా రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ప్రత్యేక దృష్టి సారించి ప్రణాళికా బద్ధంగా పూర్తి స్థాయిలో నియంత్రణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. తల్లి తండ్రులు కూడా పిల్లలు భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ , నిరంతర పర్యవేక్షణ తీసుకోవాలని కోరారు.

## గరిమెళ్ళ పేరిట డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**గరిమెళ్ళ మెమోరియల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి బాడాన రాజు**



**నరసన్నపేట, జూలై 14, మేజర్‌న్యూస్:** భారత జాతి మరిచిపోయిన జాతి రత్నం గరిమెళ్ళ. భారత స్వాతంత్ర్యం కోసం సర్వస్వం కోల్పోయిన గరిమెళ్ళ ని నేటి పాలకులు సైతం విస్మరించడం అన్యాయం. గరిమెళ్ళ జయంతి, వర్ధంతులు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి. గరిమెళ్ళ పేరిట ఆయన స్వగ్రామమైన ప్రియాగ్రహారం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే కోస్తా తీరప్రాంతం ఉన్నత విద్యా పరంగా అభివృద్ధి చెందగలదు. భారతీయులలో స్వతంత్ర పిపాస రగల్చడానికి తన కలాన్ని కదిలించిన ప్రజా కవి గరిమెళ్ళ సత్యనారాయణ మన ప్రాంత వాసి కావడం జన్మతః మనందరి జన్మఫలం. అటువంటి మహనీయులను స్మరించుకోవడంలో ప్రతి ఒక్కరూ ముందుండాలని బాడన రాజు పిలుపునిచ్చారు.

## తాత అయ్యే వ్యక్తి చేతిలో చిన్నారి పై అఘాయిత్యము



**రామభద్రపురం, జూలై 14, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్ కొండకెంగువ పంచాయతీ మధుర గ్రామ మైన జీలికవలస గ్రామంలో..ఆ ఇంట తల్లి,తండ్రి తమ ముగ్గురు ఆడ పిల్లలను అల్లారుముద్దుగా సాకుతున్నారు. ఎప్పటిలాగానే తండ్రి కూలి పనులకు వెళ్ళగా తల్లి 10,మూడుఏళ్ళ ప్రాయంలో ఉన్న పిల్లలకు అల్పాహారం అందించి సుమారు 6నెలల పాపాయికి స్నానం చేయించి ఉయ్యాల్లో జోలపుచ్చి బయట పచారీ సామానులు బండి వచ్చినట్లు గమనించి సరకులు కొనేందుకు బయటకు వెళ్ళింది. ఇంతలో ఆమెకు వరసకు చిన్నాన్న అయ్యే నేరెళ్ళ వలసకు చెందిన బోయిన యెరకన్న దొర 40 ఇంట్లోకి చొరబడి ఉయ్యాల్లో నిద్రపోతున్న చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. నిందితుని చేతుల్లో ఉన్న చిన్నారి ప్రైవేటు అవయవం నుంచి రక్తదారలు రావడం గమనించిన ఆమె హుటాహుటి న లోపలికి వచ్చి పాపకి ఏమి చేసావురా అని పక్కనే ఉన్న కర్రతో మోదడంతో నిందితుడు పాపను వొదిలి బయటకి పరుగు తీశాడు. తల్లి ఏడుస్తూ బిడ్డకు జరిగిన ఘోరాన్ని గుర్తించి చుట్టు పక్కల వాళ్ళకి తెలియజేసి వారి సూచనల మేరకు స్థానిక పోలీసు స్టేషనుకు వచ్చి జరిగిన ఘోరాన్ని పిర్యాదు చేసింది. ఎస్ఐ జ్ఞాన ప్రసాద్ ఆధ్వర్యంలో పిర్యాదు స్వీక రించి బాధిత బిడ్డను బాడంగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రధమ చికిత్స చేసి మెరుగైన వైద్య సేవల కొరకు జిల్లా కేంద్ర ఘోషాసుపత్రికి తరలించి కేసు స్వయంగా దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.నిందితుడిని గుర్తించి తమ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టుకున్నామని తెలియజేసి ఈ సమావేశంలో ప్రవేశపెట్టారు. ఇతనిపై నూతన బిఎన్ఎస్, ఫోక్సో చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.నిందితుని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి వారి నిర్ణయం కస్టడీలోకి తీసుకుంటామన్నారు.ఈ సమావేశంలో సీఐ తిరుమలరావు,ఎస్ఐ జ్ఞాన ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## జీవన్మరణాలు హరించేది భగవంతుడు మార్గం

**బైపల్లి భీమారావు**



**నరసన్నపేట, జూలై 14, మేజర్‌న్యూస్:** కలియుగంలో మానవునికి వెంటాడుతున్న జీవన్మరణ సమస్యలు హరించేవి భగవంతుడు, భక్తి మార్గాలు అని సభాధ్యక్షులు ప్రజ్ఞాన విలక్షణ బైపల్లి భీమారావు అన్నారు. ఆదివారం నరసన్నపేట మండలము గొనప్పేట గ్రామంలో ఉన్న ఆశ్రమంలో సత్సంగ సభ సమావేశం బైపల్లి అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ భవద్గీత,రామాయాణం, భారతం,ఉపనిషత్తులు, వేదాలు పురాణాలు వంటి శాస్త్రాలు భగవంతుడు మార్గం చూపిస్తున్నాయని, శ్రవణం, మననం నిధి, ద్యాస లు ద్వారా తెలుసుకోవాలని అన్నారు. అలాగె ఇటువంటి విద్యల్లో ఉన్న రహస్యాలను సద్గురువులు ద్వారా తెలుసుకోవాలని, అటువంటి వారు భగవద్గీత లో కృష్ణ పరమాత్మ అర్జునుడికి బోధించే విధానం ప్రకారం అధ్యయనం చేయాలి అని కోరారు. అనంతరం అధిక సంఖ్యలో వచ్చిన భక్తులతో అన్నదానం కార్యక్రమం స్థానిక నిర్వాహకులు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపన్యాసుకులు అల్లు రామయ్య, అప్పారావు, రమణ, ఎస్ వి రాజు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## క్షత్రియ పరిషత్ జిల్లా నూతన కార్యవర్గ ఎంపిక

**విజయనగరం టౌన్, జూలై 14, మేజర్‌న్యూస్:** జూలై 14 ఆదివారం జరిగిన క్షత్రియ పరిషత్ జిల్లా వ్యాప్త సర్వ సభ్య సమావేశం లో ముఖ్య అతిథి పూసపాటి అశోక్ గజపతిరాజు సమక్షం లో నూతన కార్యవర్గ ఎంపిక శాంతియుత వాతావరణం లో జరిగినది అధ్యక్షునిగా పెనుమత్స సీతారామ రాజు, కార్యదర్శి గా సాగి శివ సీతా రామా రాజు, కోశాధికారి గా గొట్టుముక్కల రామ రాజు ఎన్నికవగా ఉపాధ్యక్షులు గా నల్లపరాజు సత్యనారాయణ రాజు ఇందుకూరి వెంకటపతి రాజు, పూసపాటి అప్పల నరసింహరాజు,పెనుమత్స వెంకట శ్రీధర్ సహ కార్యదర్శి గా కె ఆర్ కె రాజు ఎస్ ఎస్ ఎస్ స్ వి ఆర్ ఎమ్ రాజు జి ఎస్ ఎన్ రాజు కాకర్లపూడి అజయ్ మోహన్ కార్యవర్గ సభ్యులు గాఇందుకూరి అశోక్ రాజు దాట్ల వెంకట రామచంద్ర రాజు గొట్టిముక్కల సీతారామ రాజు గణరాజు కృష్ణం రాజు కె వి సూర్యనారాయణ రాజు ఎస్ ఎస్ ఎన్ బి రాజుసాగి అప్పల రాజు దంతులూరి చిన సూర్యనారాయణ రాజు పి సత్యనారాయణ రాజు ఎన్నికయ్యారు ఈ సందర్భం గా ముఖ్య అతిది పూసపాటి అశోక్ గజపతి రాజు మాట్లాడుతూ రాజకీయాలకి అతీతం గా పరిషత్ సేవలు ఉండాలి అని సూచించారు క్షత్రియులు ఎంతో కష్టపడి సాధించిన క్షత్రియ కార్పొరేషన్ కి గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు కేటాయించ లేదని ఆవేదన వ్యక్తం చేసారు సమాజం లో గౌరవం పెరిగేటట్లు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని కోరారు నూతన కార్యవర్గ సభ్యులకి అభినందనకు తెలియజేశారు ఎలక్షన్ అధికారి గా నారాయణరాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కుచేర్లపాటి త్రిమూర్తుల రాజు పాకలపాటి గోపాల రాజు ఇందుకూరి అప్పలరాజు యూత్ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

# పవన్ సారు మా గ్రామాన్ని కాపాడండి సారూ

**- 400 ఏళ్ల గిరిజన గ్రామాన్ని ఆక్రమించుకుంటున్న వైనం - ఇల్లు, భూములు తమవే అంటూ ఖాళీ చేయమంటూ హుకుం - అభివృద్ధిని అడ్డుకుంటూ, విధ్వంసం సృష్టిస్తూ భూస్వామి ఆగడాలు**




**నరసన్నపేట, జూలై 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ జలుమూరు మండలం ఎస్టీ మాకివలస గ్రామం లో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు తమ గ్రామాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. శ్రీకాకుళం ప్రాంతం నుండి తరలివచ్చిన ఒక భూస్వామి తమ గ్రామంలోని సుమారు 180 ఎకరాల భూమి తనదే అంటూ గ్రామాన్ని ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడంతో గ్రామ ప్రజలు దిక్కుతోచని స్థితిలో తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తరతరాల నుండి నివసిస్తున్న గ్రామాన్ని గిరిజనేతర కుటుంబానికి చెందిన ఒక భూస్వామి తమదే అంటూ అధికారులు రాజకీయ నాయకుల సహకారంతో గిరిజనులపై విరుచుకుపడుతున్నారని తమకు న్యాయం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ పవన్ కళ్యాణ్ ను, కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు రామ్మోహన నాయుడుకు నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికు తమను ఆదుకోవాలని విన్నవించుకుంటూ ప్రాధాయపడుతున్నారు. గ్రామంలో సుమారు 45 కుటుంబాలు 400 సంవత్సరాలుగా మర్రివలస పంచాయతీ ఎస్టీ మాకివలస గ్రామంలో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, అటువంటి మా గ్రామంలో గిరిజన కుటుంబానికి చెందిన ఒక భూస్వామి, గిరిజన కుటుంబాలను బెదిరిస్తూ గ్రామాన్ని ఖాళీ చేయాలని బెదిరిస్తూ, ప్రస్తుత భూములు తనవే అంటూ జెసిబిలు సహకారంతో చెట్లను కూల్చి అన్యాయంగా విధ్వంసపూరిత వాతావరణ సృష్టిస్తున్నారని, గ్రామానికి కనీస అవసరాలు అయిన విద్యుత్ రవాణా సౌకర్యాన్ని కూడా జరక్కుండా అడ్డుకుంటూ ప్రస్తుతం తాము నివసిస్తున్న ఇల్లు కూడా అతనివే అంటూ ఖాళీ చేయాలని ఒత్తిడి చేయడంతో దిక్కుతోచని స్థితిలో ఐటిడిఏ అధికారులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో ప్రస్తుతం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైనే ఆశతో తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అనధికార నిర్మాణాలు, ఆక్రమణలపై అధికారుల నిర్లక్ష్యం !

## పట్టణంలోని అనేక ప్రాంతాలలో నిబంధనలు మీరి కట్టడాలు

**నరసన్నపేట, జూలై 14, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని భూ ఆక్రమణలు, అక్రమ కట్టడాలు అనేకం. చర్యలు తీసుకోవలసిన అధికార యంత్రాంగం ఎందుకో మీనమేసాలు లెక్కబెడుతుంది. ఫిర్యాదులు వస్తే పరిశీలించి చర్యలు చేపడతాం, లేదా ఎవరు ఎలా కట్టుకున్న, ఏమి ఆక్రమించుకున్నా మాకు అనవసరం అన్నట్లు ఉన్న గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారుల వ్యవహారంతో అక్రమ నిర్మాణదారులు, ఆక్రమణదారులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు.ఎవరైనా ఫిర్యాదులు చేస్తే అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించి ఆక్రమణలను నిర్మాణాలను అడ్డుకునేందుకు ఆ రోజుకే ప్రవర్తిస్తారు.అనంతరము ఆ ప్రాంతాలలో ఆ క్రమణలు కొనసాగుతాయి, అడ్డగోలు నిర్మాణాలు జరుగుతాయి. ఏమి చర్యలు తీసుకుంటారో మాత్రం తెలియదు గానీ, ఆ తర్వాత కట్టడాలు మామూలుగానే కొనసాగిపోతాయి. రోడ్లపైకి నిర్మాణాలు, కాలువల దురాక్రమణ, వంశధార కాలువల పైనే కట్టడాలు, చెరువు గర్భాలలో నిర్మాణాలు, ప్రభుత్వ ఆస్తుల ఆక్రమణలు అలా కొనసాగుతూనే ఉంటాయి. ప్రభుత్వ అనుమతుల పేరిట కొంతమంది గ్రామపంచాయతీ నుండి, సుడా నుండి అనుమతులు పొందినా ఆ అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపడుతున్నారా? వారి పొందిన అనుమతులు ఏంటి? అన్న పరిశీలించిన అధికారులు మాత్రం కానరారు? ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా కట్టే కట్టడం ఎక్కడైనా, ఒక్కటైనా కనిపిస్తుందా? కారాదనే చెప్పవచ్చు. నిర్మాణదారులు ఏదేచిగా నియమనిబంధనలు ఉల్లంఘిస్తూ ఉన్న పరిశీలించవలసిన అధికార యంత్రాంగం అటువైపు దృష్టి సారించకపోవడంతో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు కొనసాగుతూ ఉన్నాయి. ఫిర్యాదులు వచ్చేవరకు అటువైపు చూడని అధికారులు ఫిర్యాదు అందగానే రెక్కలు కట్టి వాలిపోయి. ఫిర్యాదు చేశారు కాబట్టే మేము చూసాం అని నిర్మాణదారులతో ములఖత్ అయిన సంఘటనలే ఎక్కువ , ఎవరైతే ఫిర్యాదుదారులు ఉన్నారో వారిని ఇరికించే ప్రయత్నాలు చేస్తారు. పత్రికల్లో వచ్చిన కథనాలు ఆధారంగా అధికార



యంత్రాంగం చర్యలు చేపట్టేందుకు ముందుకు కదిలే సంఘటనలు అనేకం, కానీ తరువాత ఆ నిర్మాణాలు ఎలా ఉన్నాయి ఎన్ని అంతస్తులు నిర్మాణాలు చేపడుతున్నారు? గతంలో తీసుకున్న చర్యలపై కన్నెత్తి అటువైపు చూడరు? నిర్మాణదారులుఅధికారులు మరి రారు చూడరు అని వారి ఇష్టానుసారం నిర్మాణాలు కొనసాగిస్తూ నరసన్నపేట పట్టణానికి అనుమతులు లేని ఐదవ అంతస్తు నిర్మాణం కూడా దర్జాగా చేపట్టి నిబంధనల ఉల్లంగిస్తున్నారు. సుడా నియమాల ప్రకారం ఉండవలసిన రోడ్లు ఎక్కడైనా ఉన్నాయా? ఇది సగటు పట్టణ వాసుల ప్రశ్న? దీనికి సమాధానాలు చెప్పే వారెవరు? ఇచ్చే వారు ఎవరు? తాజాగా నరసన్నపేట పట్టణంలో కంబకాయ జంక్షన్ వద్ద స్థానిక వీధివాసులు రోడ్డు కోసం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించారు. ఆ వివాదం కోర్టులో ఉన్నప్పటికీ నిర్మాణదారులు పనులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. నరసన్నపేట పట్టణంలోని అన్ని వీధులలో పరిస్థితులు ఇలానే ఉన్నాయి. పరిశీలించి చర్యలు తీసుకోవలసిన అధికారులు నియమ నిబంధనల ప్రకారం వ్యవహరించకపోవడంతో పరిస్థితులు షరామాములుగానే ఉన్నాయి.

# పసికందుపై అత్యాచారం దుర్మార్గం

**బొబ్బిలి, జూలై 14, మేజర్‌న్యూస్:** ఐదు నెలల పసికందుపై అత్యాచారం అత్యంత దారుణమైన ఘటన అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శంకరరావు, మండల కార్యదర్శి ఎస్.గోపాలం అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఐదు నెలల పసికందుపై అత్యాచారం చేయడం చూస్తే సమాజం ఎటు పోతుందో అర్థం కావడం లేదన్నారు. అశ్లీలత, అసభ్య కరమైన వీడియోలు ఇంటర్నెట్ లో పెట్టడం, సినిమా, టివి సీరియళ్లలో మహిళలను అసభ్యంగా చూపించడం వలనే అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన సోషల్ మీడియాలో వస్తే క్షణాల్లో వీడియోను డిలీట్ చేపించిన కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అశ్లీలత ఫోటోలు, వీడియోలను ఎందుకు నిషేధం చేయడం లేదని ప్రశ్నించారు. సినిమాలు, సీరియళ్లలో స్త్రీలను అసభ్యంగా చూపించే సన్నివేశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలు విలాస వస్తువుగా కేంద్రంలో ఉన్న మనువాదులు భావించడం వలనే మహిళలను చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్లను లైంగిక వేధింపులు



చేసినా కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదన్నారు. మహిళలపై దాడులు, వేధింపులు, అత్యాచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పసికందుపై అత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిచో పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం సభ్యులు బి.యుగంధర్ పాల్గొన్నారు.

# శాస్త్రీయ భావజాలాన్ని తిరోగమించే శక్తులు పాలిస్తున్నాయి శాస్త్రీయ విజ్ఞానంతోనే ముడిపడి ఉంది

**జెవివి వ్యవస్థాపకులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి**




**విజయనగరం బ్యూరో, జూలై 14, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగానే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ప్రజల భావజాలాన్ని తిరోగమించే శక్తులు రాజ్యపాలన చేస్తున్నాయని, ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ సమిష్టి కృషి ద్వారా శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందిస్తే, శాస్త్రీయ విజ్ఞానానికి ఏ సంబంధం లేని రాజకీయ శక్తులు శాస్త్రీయ విజ్ఞానాన్ని వెనక్కి నెట్టి ప్రజల్ని మూఢత్వాలవైపు నెడుతున్నారని, ప్రధానంగా మన దేశంలో విజ్ఞానానికి ఏ సంబంధం లేని రాజకీయ శక్తులు సమాజాన్ని వెనక్కి నెడుతున్నాయని జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బెంగళూరు నగరంలో ఆదివారం జరిగిన 5వ జాతీయ మహాసభలో బ్రహ్మారెడ్డి మాట్లాడారు. మనదేశంలో ప్రజలను దోచుకునేందుకు పెట్టుబడిదారులు, షావుకారులు తమ దోపిడీని సుస్థిరం చేసుకునేందుకు ప్రజల్ని శాస్త్రీయ భావజాలం నుంచి వెనక్కి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మన వరుకు రాదులేనని ప్రజలు భావిస్తే భవిష్యత్తులో అది ఎంతో ప్రమాదమని హెచ్చరించారు. ప్రజల్ని తిరోగమన భావజాలం వైపు నెట్టే రాజకీయ శక్తులు ఎదుర్కోవాల్సిన బాధ్యత శాస్త్రీయ విజ్ఞానవంతులపై ఉందన్నారు. రాజ్యాంగ పీఠికలో చెప్పిన అంశాలపై తూట్లు పొడిచేందుకు కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. మానవజాతిని నడిపించేది శాస్త్రీయ విజ్ఞానమేనని, మానవజాతి మనుగడకు శాస్త్రీయ విజ్ఞానం ఎంత అవసరమైన స్పష్టం చేశారు. విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించకపోవడం వలన మూఢనమ్మకాలు పెరిగిపోతున్నాయన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు పాఠ్యాంశాన్ని బోధించే ముందు ఐదు నిమిషాలపాటు నైతిక విలువలు, శాస్త్రీయ విజ్ఞానం గురించి విద్యార్థులకు బోధించాలని సూచించారు.ఫిరా జాతీయ నాయకులు నరేంద్ర నాయక్ మాట్లాడుతూ ప్రజలంతా విజ్ఞానం దిశగా పయనిస్తే ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. మానవజాతి మనుగడకి ఎంతో అవసరమైన సైన్సు భావజాలం దిశగా ప్రజల పయనించాలని చెప్పారు. కరోనా సమయంలో యోగా చేస్తే కరోనా రాదని ప్రకటించిన రాందేవ్ బాబా కరోనా వ్యాక్సిన్ వేసుకున్నారని, బాబాలు,యోగులు ఎవరికైనా మందులు ఇచ్చేది సైన్సని అన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జి పి ఎస్ అమలుకు గెజిట్ నోటిఫికేషన్ మోసపూరిత చర్య

## తక్షణమే గెజిట్ ప్రకటనను రద్దు చేయాలి

**బొబ్బిలి, జూలై 14, మేజర్‌న్యూస్:** జి పి ఎస్ అమలు చేస్తూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయటం మోసపురితమైన, దుర్మార్గమైన చర్య అని తక్షణమే గెజిట్ ప్రకటనను రద్దు చేయాలని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అకడమిక్ కన్వీనర్ జె సి రాజు డిమాండ్ చేశారు.ఆదివారం స్థానిక గాంధీ బొమ్మ కూడలిలో లిజి పి ఎస్ అమలుకు నోటిఫికేషన్ విడుదలకు వ్యతిరేకంగ ఎపిటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు సిహెచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి గెజిట్ ప్రతులను దహనం చేశారు. గెజిట్ ప్రకటన రద్దుచేయాలని, సి పి ఎస్, జి పి ఎస్ లను రద్దు చేయాలని, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ పాత పింఛను ను పునరుద్ధరించాలని అది ఉద్యోగ, ఉపాధ్యాయ ల ఆకాంక్ష అని అన్నారు. గత ప్రభుత్వం జి పి ఎస్ ను అమలు చేసేందుకు తీవ్రంగా ప్రయత్నం చేసిందని అయితే పోరాటాల ద్వారా జి ఓ విడుదల కాకుండా అడ్డుకున్నామన్నారు. ఇప్పుడు జి పి ఎస్ అమలు చేస్తూ గెజిట్ విడుదల చేయటం దుర్మార్గమని, ఇది ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసపుచ్చటమే నని అన్నారు. తక్షణమే గెజిటను రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలన్నారు. సి పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య, జిల్లా కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల



హామీల్లో భాగంగా సి పి ఎస్ ఉద్యోగులకు పాతపింఛను అమలును పరిశీలిస్తామని చెప్పి నెల తిగకుండానే గత ప్రభుత్వం ఇచ్చిన జి ఓ 54 కు గెజిట్ ప్రకటన చేయటం ఓట్లు కోసం మోసపూరిత ప్రకటన చేసినట్లు ఉందన్నారు. గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులు విశ్వాసాన్ని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎపిటీఎఫ్ నాయకులు రామకృష్ణ, లక్ష్మణ రావు, జనార్ధన రావు ,పరుసు నాయుడు, తిరుపతి రావు,శ్రీనివాస రావు,పాణి గ్రహి,మురళి, దాలి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీ పెన్షన్ స్కీమ్ చట్టాన్ని రద్దు చేయాలి - ఆప్టాలి

**బొబ్బిలి, జూలై 14, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం లో చేసిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా వున్నది అని రద్దు చేసిన చంద్రబాబు నాయుడు గారు ఇప్పుడు ఉద్యోగుల మనోభావం నకు వ్యతిరేకంగా ఉన్న గ్యారంటీ పెన్షన్ స్కీమ్ ను కూడా రద్దు చేయాలి. ఎన్నికల ముందు సి పి ఎస్ రద్దు విషయం పరిశీలిస్తామని హామీ ఇచ్చిన చంద్ర బాబు నాయుడు గారు మరియు పవన్ కళ్యాణ్ గారు దాన్ని గురించి పరిశీలించే లోపల అధికారులు గ్యారంటీ పెన్షన్ స్కీమ్ కు అమలు తేదీ ప్రకటించడం దారుణం. ప్రభుత్వం జరిగిన తప్పిదాన్ని గుర్తించి ఉద్యోగుల్లో అశాంతి ఏర్పడక ముందే గ్యారంటీ పెన్షన్ స్కీమ్ చట్టాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానం అమలు లో తేవడానికి తగు చర్యలు తీసుకోవాలి, ఉద్యోగుల్లో నమ్మకాన్ని కలిగించాలి. ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల్లో వున్న అసంతృప్తి వలనే గత ప్రభుత్వం అధికారం కోల్పోయిన విషయం అందరికి తెలిసిందే. మరల మీరు గత ప్రభుత్వం అడుగు జాడల్లో నడవడం సరైన విధానం కాదు. ల్యాండ్ టైటిలింగ్ అక్ట్ పై ఏ విధంగా సత్వర చర్యలు తీసుకొన్నారో అదే విధంగా గ్యారంటీ పెన్షన్ స్కీమ్ పై కూడ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కాబట్టి వెంటనే గ్యారంటీ పెన్షన్ స్కీమ్ నోటిఫికేషన్ రద్దు చేసి, చట్టాన్ని రద్దు చేసి, ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధరించే దిశగా అడుగులు వేసి ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల్లో మనో ధైర్యం కల్పించాలని గౌరవ ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఎ. పి ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) రాష్ట్ర అధ్యక్షుడు గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ రావు విజ్ఞప్తి చేశారు.

## యోగాతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది



**నరసన్నపేట, జూలై 14, మేజర్‌న్యూస్:** ముగిసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా శిక్షణ తరగతుల ప్రోగ్రాం లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి,మాజీ జడ్పిటిసి సభ్యురాలు బగ్గు సుగుణమ్మ. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగతో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని,మనిషి జీవన గమనంలో యోగా భాగం కావాలని మాజీ జడ్పిటిసి సభ్యురాలు బగ్గు సుగుణమ్మ అన్నారు.ఆదివారం గుండివిల్లిపేట సర్వమంగళ కళ్యాణమండపం లో ఆనందం ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు ఈ నెల 09 నుంచి 14 తేదీ వరకు ఆనందోత్సవం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్స్ డాక్టర్ కింజరాపు అమ్మ నాయుడు , సందీప్ , సురేంద్ర ,మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ , తెలుగుదేశం పార్టీ నాయకులు కింజరాపు సూర్యనారాయణ ,యాళ్ళ వేణుగోపాలరావు ,శిమ్మ జగన్నాధం మరియు యోగా శిక్షణ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గరిమెళ్ళ పోరాట స్ఫూర్తి ఓ చరిత్ర



**శ్రీకాకుళం, జూలై 14, మేజర్‌న్యూస్:** గరిమెళ్ళ పోరాట స్ఫూర్తి ఓ చరిత్ర అని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఏజే జాతీయ నేత జి. ఆంజనేయులు అన్నారు. నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్ర సమరయోధుల స్మృతి వనంలో స్వాతంత్ర సమరయోధులు, ప్రజా కవి గరిమెళ్ళ సత్యనారాయణ జయంతి వేడుకలు కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో రచనలు, పాటలు, అక్షర రూపంలో గరిమెళ్ళ ప్రధాన భూమిక పోషించారు అన్నారు. స్వాతంత్ర సమరంలో గరిమెళ్ళ, స్వాతంత్రానంతరం జర్నలిస్టు ఉద్యమంలో మానుకొండ చలపతిరావు కీలకంగా వ్యవహరించారని వీరిద్దరూ శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు కావడం గొప్ప విషయం అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ మాజీ పాలకవర్గ సభ్యులు డాక్టర్ జామి భీమశంకర్, ఇంటక్ ప్రతినిధి వావిలపల్లి జగన్నాథ నాయుడు, ట్రస్ట్ ప్రతినిధి కొంక్యాన వేణుగోపాల్, ఏపీడబ్ల్యుఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ ప్రసంగించారు. తెలుగు పండితులు అవధాని పైడి కరుణాకర్ గరిమెళ్ళపై పలు గీతాలను ఆలపించారు. కొంక్యాన ట్రస్ట్ చైర్మన్ కొంక్యాన మురళీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు ఎం వి ఎస్ ఎస్ శాస్త్రి నక్క శంకర్రావు, తర్లాడ అప్పలనాయుడు, ఏపీ డబ్ల్యుజేఎఫ్ విశాఖ జిల్లా ప్రతినిధులు జి శ్రీనివాస్ డి రవికుమార్, కొండబాబు, కొంకాన శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార ఘటనపై ఎసీ కమిషన్ చైర్మన్ డా. డివిజి శంకరరావు దిగ్భ్రాంతి

**విజయనగరం బ్యూరో, జూలై 14, మేజర్‌న్యూస్:** ఆరునెలల చిన్నారిపై జరిగిన అత్యాచార యత్న ఘటనపై రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.ఘటనను తీవ్రంగా ఖండించారు. సంఘటన వివరాలను ,బాధిత బాలిక ఆరోగ్య పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సూచించారు. సభ్య సమాజం తలదించుకునే ఘటనకు పాల్పడిన నిండితుడిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి వి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## త్రిబుల్ ఐటీ సాధించిన విద్యార్థికి సత్కారం



**మెలియాపుట్టి, జులై 14, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి గ్రామానికి చెందిన గుంటుకు జగదీశ్వరరావు, స్వప్నల తనయుడు గుంటుకు హేమసుందర్ కు పాతపట్నం ఏఎంసీ మాజీ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి ఆదివారం అభినందించారు. ఇటీవల హేమసుందర్ త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ. పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఫోటోతో కూడిన మెమెంటోను అందజేసి దుస్సాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. చక్కటి ప్రతిభ కనబరిచి త్రిబుల్ ఐటీ కి ఎంపిక కావడం గర్వకారణం తెలిపారు. తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థి బాగా చదువుకొని మంచి ఉద్యోగం సాధించుకుని మెలియాపుట్టి గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు.

## పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నలుగురు విద్యార్థులకు ఐ.ఐ.ఐ టి సీట్లు

### ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

**నరసన్నపేట/ పోలాకి, జూలై 14, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐ ఐ ఐ టి ఎంపిక కావడం పట్ల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడంతో విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో సీట్లు సంపాదించెందుకు, అవసరమైన ఉన్నతమైన బోధన అందించేందుకు ఉపాధ్యాయ బృందం కృషి చేసిందని, నాణ్యమైన విద్యను అందించడంలో ప్రభుత్వ పాఠశాలలు ముందంజలో ఉంటాయని ప్రధానోపాధ్యాయులు అన్నారు. పేదింటి విద్యార్థులు త్రిబుల్ ఐటీ సంస్థలలో సీట్ సంపాదించడం వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాట అవుతుందని ఉపాధ్యాయులు అన్నారు. పోలాకి ఉన్నత పాఠశాల నుండి త్రిబుల్ ఐటీ సీట్లు సంపాదించిన విద్యార్థులు, జల్లు దుర్గాప్రతాప్ (నూజివీడు), ఎం ధన వర్షిత (శ్రీకాకుళం), ఐ సంతోష్ (ఒంగోలు ), పి నరేష్ (ఒంగోలు). వీరిని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## లక్షలు వెచ్చించి కట్టారు గాలికి వదిలేసారు ఉపాధి హామీ నిధులు వృర్థం చేసారు




**లక్కవరపుకోట, జూలై 14, మేజర్‌న్యూస్:** మండలం లోని గంగుబూడి పంచాయతీలో రైతుల కోసం అని వైద్య సేవల నిమిత్తం అని ఉపాధి హామీ నిధులు సుమారు 21-80 లక్షల అంచనా వ్యయం తో వైసీపీ ప్రభుత్వ హాయము 2020 - 2021 ఆర్థిక సంవత్సరం లో నిర్మించిన రైతు భరోసా వెల్ నెస్ కేంద్రాలను గాలికి వదిలేయడం తో అవి నిరుపయోగంగా పడి వున్నాయి ఇప్పుడు అవి రైతులు రోగుల కంటే అసాంగిక కార్యక్రమాలకు పాల్పడే వారికీ బాగా ఉపయోగపడుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు ఎందుకు కట్టారు ఎందుకు ఆలా వదిలేసారు అనే విషయం అధికారులే చెప్పాలి 80 లక్షలు ప్రజల సొమ్ము ఇప్పుడు ఇలా వృర్థంగా పోయింది అటు నిర్మాణం ద్వారా కాంట్రాక్టర్ లు బాగుపడ్డారు కానీ సచివాలయ పరిధిలోని రైతులు రోగులు ఎంతో కొంత తమకు ఉపయోగాపడుతుంది లే అని ఆశ పడి బంగ పడ్డారనే చెప్పాలి .ఎవడి అబ్బ సొమ్మని ఇలా ఇష్టం వచ్చినట్లు ఖర్చుచేసి నిర్మించిన భవనాలను ఎందుకు నిరుపయోగంగా వదిలేసారో అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలి అని ఈ విషయం పై జిల్లా అధికారులు స్థానిక ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ద్రుష్టి సారించాలని దోషులను శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## వ్యర్థాలను అరికట్టాలంటూ నిరసన



**పూసపాటిరేగ, జూలై 14, మేజర్‌న్యూస్:** మండలంలోని కుమిలి గ్రామ సమీపంలో రామతీర్థం రహదారి మార్గంలో ఉన్న కోళ్ల ఫారాలు వలన వ్యర్థాలను పొలాల్లోకి కలిసి పంటలకు తీవ్ర నష్టం ఏర్పడుతుందంటూ కుములు గ్రామానికి చెందిన పలువురు ఆదివారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన పలువురు కోళ్ల ఫారం వ్యర్థాల వలన చెరువులు కలుషితం అవుతున్నాయని, ఆభ్యత జలాలలో పొలాల్లోకి కలవడం వలన పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వ్యర్థ జలాలను కోళ్ల ఫారం యాజమాన్యం అరికట్టాలని, లేకుంటే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామంటూ నిరసనకారులు నిరసన కార్యక్రమంలో కోళ్ల ఫారం యాజమాన్యాన్ని హెచ్చరించారు.అయితే నిరసన కార్యక్రమం ఉధృతంగా ఉంటుందని ముందుగానే భావించిన పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. నిరసన కార్యక్రమం శాంతియుతంగా ముగియవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## గ్రంథాలయాన్ని ప్రజలు సద్విని చేసుకోవాలి



**తెర్లాం, జూలై 14, మేజర్‌న్యూస్:** స్థానిక గ్రంథాలయానికి వయోవృద్ధులు పిల్లలు యువత వచ్చి పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయ అధికారి సిహెచ్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమంలో పిల్లలకు పుస్తక పఠనం చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి నీతి కథలు ఆధ్యాత్మిక కథలు హాస్య కథలు చదివి తగిన విజ్ఞానాన్ని సంపాదించుకోవాలన్నారు ముఖ్యంగా నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు కావలసిన పుస్తకాలను వినియోగించుకొని ఉద్యోగ అవకాశాలు సాధించుకోవాలని ఆయన తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమములో ఆయనతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె విష్ణు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల పాకలు గ్రామంలో ఘనంగా దేసమ్మ తల్లి వారాలు



**బాడంగి, జూలై 14, మేజర్‌న్యూస్:** మండలంలోని లక్ష్మీపురం గ్రామపంచాయితీ మధుర గ్రామ మైనఎరుకలపాకలు గ్రామంలో ఆదివారందేశమ్మ తల్లి వారాలను గజరాయన వలస ఎంపిటిసి పాలవలస గౌరు సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోఅమ్మ తల్లులు ఘటాలు తిరువీధుల్లో తిప్పారుపూజారులు భక్తులు మేళా తాళాలతో దేశమ్మ తల్లి వారాలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నారాచంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఆనందంలో ఉత్సాహంగా ఎరుకుల కులస్తులమంతా 120 కుటుంబాలు కూడా పెద్ద ఎత్తునఆ దేశమ్మతల్లికి మొక్కులు చెల్లించుకోవడం జరిగిందని గత ప్రభుత్వం హయాంలో మా గ్రామ ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడ్డారని నేడు టిడిపి పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా బేబీ నాయనఅయ్యారని వారి హయాంలో మా గ్రామానికి ప్రజలకు మంచి జరగాలని అదేవిధంగా మా ప్రియతమ నేత మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు కూడా కొద్దిరోజుల్లో ఎమ్మెల్సీ అవ్వాలని కోరుతూ దేశమ్మ తల్లికి మొక్కు చెల్లించడం జరిగిందని గ్రామ ప్రజలందరికీ మంచి జరగాలని కోరుతూ దేశమ్మ తల్లి అమ్మవారిని పూజించినట్లు వారు తెలిపారు.

## అత్యాచార నిందితులకు ఉరి శిక్షే సరైందిలి

### - కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు
### -పసికందుపై అత్యాచారం సభ్యసమాజానికి సిగ్గు చేటు



**రామభద్రపురం, జూలై 14, మేజర్‌న్యూస్:** పసికందులు, పిల్లలపై అత్యాచారానికి పాల్పడే నేరస్తులకు ఉరి శిక్షే సరైన శిక్షని కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు అన్నారు. రామభద్రపురం మండలం జన్నివలస గ్రామంలో సంభవించిన 5 నెలల పసికందుపై అత్యాచార సంఘటన సభ్య సమాజంసిగ్గుతో, అవమానంతో తలదించుకునే సంఘటన అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. అత్యాచారానికి పాల్పడిన వాడికి ఉరి శిక్ష వేయాలన్నారు. ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన తో భయపడుతున్నారన్నారు. పిల్లల , మహిళలు మీద అత్యాచారం చేసిన వారు ఎంతటివారికైనా ,ఏ స్థాయి వారికైనా మరణ శిక్ష విధించేలా చట్టాలు ఉండాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ లద్వారా కాలయాపన లేకుండా త్వరిత గతిని శిక్షలు పడేలా చేయాలన్నారు. బాలికలను లైంగిక వేధింపుల కు గురిచేయాలన్న ఆలోచన చేయాలంటేనే భయపడేలా చట్టాలు ఉండాలన్నారు. బాలికలను ఎదగనువ్వకుండా చదవనివ్వకుండా చేసే ప్రతి సంఘటన తీవ్రమైందేనని అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించి నప్పుడే ఆడపిల్లలకు భద్రత కల్పించినవారం అవుతామని ఆయన అన్నారు.

# జాతి మరచిన జాతి రత్నం గరిమెళ్ళ

## ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజా కవి గరిమెళ్ళ 131వ జయంతి



**నరసన్నపేట, జూలై 14, మేజర్‌న్యూస్:** మాకొద్దీ తెల్లదొరతనము అంటూ గల మెత్తిన గరిమెళ్ళ భారత జాతి గుండెల్లో నిలువెల్లా ఉండాలి, స్వాతంత్ర యుద్ధంలో తనదైన శైలిలో ముందుకు సాగిన గరిమెళ్ళ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి, జాతీయ స్ఫూర్తితో ప్రజాకవిగా గలమెత్తి స్వాతంత్ర పిపాసను రగిలించిన గరిమల్లె జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం. గరిమెళ్ళ సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లా ప్రియాగ్రహారం గ్రామంలో 1893 జూలై 15న జన్మించాడు. తల్లి సూరమ్మ, తండ్రి వేంకట నరసింహం. గరిమెళ్ళ ప్రాథమిక విద్య స్వగ్రామమైన ప్రియాగ్రహారంలో సాగింది. విజయనగరం, మచిలీపట్నం, రాజమహేంద్రవరం మొదలైనచోట్ల పైచదువులు చదివాడు. బి.ఏ. చేశాక గంజాం కలెక్టర్ కార్యాలయంలో గుమస్తాగా కొంతకాలం పనిచేశాడు. ఆ తరువాత విజయనగరం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా కొంతకాలం పనిచేశాడు. అతని స్వేచ్ఛాప్రియత్వం వల్ల ఎక్కువకాలం ఏ ఉద్యోగమూ చెయ్యలేకపోయాడు.

### స్వాతంత్ర్యోధ్యమ స్ఫూర్తి

1920 డిసెంబర్?లో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహాసభలో సహాయనిరాకరణ తీర్మానం అమోదించబడింది. ఆ వీరావేశంతో ఉద్యమంలోకి దూకిన గరిమెళ్ళ ' మా కొద్దీ తెల్లదొరతనం పాటను వ్రాశాడు. ఆనోటా- ఈనోటా ఈ పాట గురించి ఆనాటి బ్రిటీషు కలెక్టరు జి.టి.హెచ్. బ్రేకన్ దొర చెవినపడి ఆయన గరిమెళ్ళను పిలిపించి పాటను పూర్తిగా పాడమన్నారట. గరిమెళ్ళ కేవలం రచయితే కాదు, గొప్ప గాయకుడు కూడా. తన కంచు కంఠంతో ఖంగున పాటలు కూడా పాడగలడు. గరెమెళ్ళ పాట విన్న బ్రిటీషు కలెక్టరు బ్రేకన్ దొర తెలుగుభాష నాకు రాకపోయినప్పటికీ, ఈ పాటలో ఎంతట మహత్తర శక్తి ఉందో, సామాన్య ప్రజల్ని సైతం ఎలా చైతన్యపర్చగలదో నేను ఊగించగలనన్నాడట. ఆ పాటను వ్రాసినందుకు గరిమెళ్ళకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించారు. బహుశా ప్రపంచ చరిత్రలోనే పాట రాసి పాడినందుకు జైలు శిక్ష అనుభవించిన తొలి రాజకీయ కవి గరిమెళ్ళ కావచ్చు.

గరిమెళ్ళ జైలులో వుండగా 1923 జనవరిలో ఆయన తండ్రి చనిపోయాడు. క్షమాపణ చెబితే ఒదులుతామని చెప్పారట. కాని గరిమెళ్ళ క్షమాపణ చెప్పకుండా జైలులోనే ఉన్నాడు. అంతటి దేశభక్తుడు ఆయన.

### శారదా గ్రంథమాల స్థాపన

జైలు నుంచి విడుదల కాగానే ప్రజలు ఆయనకు ఎన్నోచోట్ల సన్మానాలు చేశారు. ఆయన జీవితంలో మధుర ఘట్టం ఇదొక్కటే. ఆ తరువాత కొద్దిరోజులకు భార్య చనిపోయింది. అప్పుడాయనకి ఇద్దరు కుమార్తెలు. గరిమెళ్ళ మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు. అప్పులు పెరగడంతో వున్న ఆస్తి అమ్మేసి అప్పులు తీర్చాడు. ఉద్యోగం వదిలేశాక కొంతకాలం ప్రియాగ్రహారంలో గ్రంథాలయ కార్యదర్శిగా పనిచేశాడు. శ్రీ శారదా గ్రంథమాల స్థాపించి పద్దెనిమిది పుస్తకాలు అచ్చువేశాడు. అవి అమ్ముడుపోలేదు. ఆయన ఎక్కువగా రాజమండ్రి, విజయవాడ, మద్రాసులకు తిరుగుతూ వుండడంతో, వాటిని పట్టించుకోక పోవడం వల్ల వాటిని చెదలు తినేశాయి. వాటి వల్ల కూడా కొంత నష్టం వచ్చింది.

### గరిమెళ్ళ -రచనలు

1921లో గరిమెళ్ళ ' స్వరాజ్య గీతములు ' పుస్తకం వెలువడింది. 1923లో హరిజనుల పాటలు, 1926లో ఖండకావ్యములు, భక్తిగీతాలు, బాలగీతాలు మొదలైన రచనలు వెలువడ్డాయి. గరిమెళ్ళ చాలాసార్లు జైలు శిక్ష అనుభవించాడు. జైలులో వుండగా తమిళ, కన్నడ భాషలు నేర్చుకున్నాడు. తమిళ, కన్నడ గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. ఆంగ్లంలో కూడా గరిమెళ్ళ కొన్ని రచనలు చేశాడు. ఆంగ్లం నుంచి కొన్ని గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. భోగరాజు పట్టాభిసీతారామయ్య ఆంగ్లంలో వ్రాసిన ' ది ఎకనామిక్ కాంక్వెస్ట్ ఆఫ్ ఇండియా' అనే గ్రంథాన్ని తెలుగులోకి అనువదించాడు. 1937లో చీనా-జపాన్ అనే పుస్తకాన్ని రచించారు. గరిమెళ్ళ జీవనోపాధి కోసం 1933లో మద్రాసు చేరుకున్నాడు. అక్కడ గృహలక్ష్మి పత్రిక%దీ% సంపాదకుడుగా ఉద్యోగంలో చేరాడు. కొంతకాలం తరువాత అక్కడ మానివేసి ఆచార్య రంగా, వాహిని పత్రికలో సహాయ సంపాదకుడుగా చేరాడు. కొద్ది రోజులతర్వాత ఆంధ్రప్రభలో చేరాడు. కొంతకాలం ఆనందవాణికి సంపాదకుడుగా పనిచేశాడు. కొంతకాలం ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా జీవనం సాగించాడు. స్వాతంత్ర్యానంతరం మన పాలకుల వల్ల కూడా గరిమెళ్ళకు చెప్పుకోదగ్గ సహాయం లభించలేదు. దాంతో కొంతమంది మిత్రులు గరిమెళ్ళను ' మాకొద్దీ నల్ల దొరతనం ' అనే గేయం వ్రాయలని అడిగారట. దేశ భక్తుడు, స్వాతంత్ర్య పిపాసి అయిన గరిమెళ్ళ అందుకు అంగీకరించలేదుట. చరమ దశలో దుర్భరదారిద్ర్యాన్ని అనుభవించిన గరిమెళ్ళ 1952 డిసెంబర్ 18వ తేదీన మరణించాడు. ఆయన అంత్యక్రియలు ఇరుగు పొరుగు వారు జరిపారు.

### గరిమెళ్ళ పేరిట డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

భారత జాతి మరిచిపోయిన జాతి రత్నం గరిమెళ్ళ. భారత స్వాతంత్ర్యం కోసం సర్వస్వం కోల్పోయిన గరిమెళ్ళ ని నేటి పాలకులు సైతం విస్మరించడం అన్యాయం. గరిమెళ్ళ జయంతి, వర్ధంతులు ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి. గరిమెళ్ళ పేరిట ఆయన స్వగ్రామమైన ప్రియాగ్రహారం లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే కోస్తా తీరప్రాంతం ఉన్నత విద్యా పరంగా అభివృద్ధి చెందగలదు.

# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

## తెదేపా ఎమ్మెల్యే కోండ్రు



**వంగర, జూలై 14, మేజర్‌న్యూస్:** మాజీమంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆదివారం నాడు ఉదయం వంగర మండలంలోని మడ్డువలస గొర్లె శ్రీరాములు నాయుడు జలాశయం కుడికాలువ నుండి సాగు నీటిని విడుదల చేశారు. ముందుగా కాల్వ ద్వారా 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఫస్ట్ ఫేజుగా 24877 ఎకరాల ఖరీఫ్ ఆయకట్టుకు విడుదల చేసారు.తదుపరి సెకండ్ ఫేజ్ శ్రీకాకుళం జిల్లా ఒక్క లావేరు మండలానికి 5200 ఎకరాల నీటిని అందించనున్నారు. అదే విదంగా ఎడమ ప్రదాన కాల్వ నుండి మూడు గ్రామాల్లో 999 ఎకరాలకు నీరు విడుదల చేశారు ప్రాజెక్టు నుంచి నీటి విడుదలకు ముందు ఎమ్మెల్యే కోండ్రు ప్రాజెక్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాల్వల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు.అనంతరం ఆయన విలేఖర్లతో కోండ్రు మాట్లాడుతూ, రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు.ఎన్నో సాగు, తాగు నీటి ప్రాజెక్టులను ప్రారంభించిన ఘనత తెలుగుదేశం పార్టీదన్నారు.ఆర్థిక అవరోధాలు ఉన్నప్పటికీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి ముఖ్యమంత్రి పెట్టారన్నారు.గత జగన్ రెడ్డి పాలనలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని పూర్తిగా గాలి కొదిలేసారని విమర్శించారు. వైసీపీప్రభుత్వ విధానాలతో పంటలు లేక, పనులు లేక ఉత్తరాంధ్ర నుంచి లక్షలాదిమంది రైతులు పొట్టకూటి కోసం వలసలు పోయారని పేర్కొన్నారు. భూములు సారవంతంగా ఉన్నా సాగునీరు అందించలేక పోయారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నాయుడు వంశధార, నాగావళి, గోదావరి, కృష్ణా, పెన్నా నదులతో పాటు రాష్ట్రంలోని 69 నదులను అనుసంధానం చేస్తే దక్షిణ భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలుస్తుందని ప్రయత్నం చేస్తే గాలికి వదిలేసారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు జగన్ రెడ్డి ప్రాజెక్టులకు అవసరమైన నిధుల్లో 25 శాతం కూడా వెచ్చించక పోవడంతో పూర్తిగా పడకేశాయన్నారు.జగన్ అసమర్థత వల్ల రాష్ట్రంలోని అనేక సాగునీటి ప్రాజెక్టులు అర్థాంతరంగా నిలిచిపోయాయన్నారు. కాలువలను కూడా నిర్వహించలేని జగన్ రెడ్డి ప్రాజెక్టులను ఎలా నిర్మిస్తారన్నారు.నేడు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనతో రైతులకు స్వర్ణయుగం మొదలయ్యి ప్రాజెక్టులకు మహర్దశ పట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ మన్మదరావు, డిఈ నాగేశ్వరరావు, జె ఈ నితిన్ కుమార్ రాజాం నియోజక వర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, ఉత్తరాంధ్రా దళిత బహుజన అధ్యక్షులు మజ్జి గణపతి,వంగర మండలం మాజీ జెడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు, మాజీ సర్పంచ్ ఉదయాన మురళీకృష్ణ, పిన్నింటి మోహన రావు, కిమిడి అశోక్ కుమార్,దూబ ధర్మారావు,లచ్చు భుక్త కృష్ణమూర్తి, ఎలకల దుర్గారావు, గురవాన నారాయణరావు, వంగా వెంకటరావు, బెజ్జి పురపు రవి,బి శ్రీను, కర్నేన మహేష్, వల్లూరు గణేష్,గేదెల బాలమురళి ,చెలికాని మహేష్, దుప్పల పూడి శ్రీను వాసరావు, ఎస్ రమేష్ కుమార్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోదకొండమ్మ ఘటాల పండుగలో ఎమ్మెల్యే బండారు



**మాడుగుల, జూలై 14, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలం ఘాట్ రోడ్ జంక్షన్‌లో శ్రీమోదమాంబ వర్తక సంఘం ఆధ్వర్యంలో మోదకొండమ్మ 108 ఘటాల పండగను ఘనంగా నిర్వహించారు. ఈ పండుగలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఘటాన్ని శిరస్సున ధరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వర్తక సంఘం ఆధ్వర్యంలో ఆయనకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల ఎంపిపి రాజారాంతో పాటు మోదకొండమ్మ ఆలయ చైర్మన్ పుప్పల అప్పలరాజు, శానాపతి కొండలరావు, కరణం రాము, వర్తక సంఘం ప్రతినిధులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి గ్రామ యువత శ్రమదానం



**సంతబొమ్మాళి, జూలై 14, మేజర్‌న్యూస్:** యువత ముందుకొస్తే గ్రామాలలో ఎటువంటి సమస్యలైన పరిస్కారం చూపగలరు అని నిరూపించారు సంతబొమ్మాళి గ్రామానికి చెందిన యువకులు. గతం లో పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన యువత తాజాగా పిచ్చి మొక్కలు తో నిండిన సంతబొమ్మాళి స్మశాన వాటిక రహదారి ఆదివారం శుభ్రపరిచారు. స్థానిక ఎర్ర బంద సమీపంలో ఉన్న ఈ స్మశాన వాటిక రహదారి పిచ్చి మొక్కలు తో నిండి చెత్త చెదారం తో దుర్భరంగా తయారైంది. ఇది పరిశీలించిన యువత ముందుకొచ్చి పిచ్చి మొక్కలు, చెత్త ను తొలగించి శుభ్రపరిచారు అలాగే రహదారి కి ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ ప్రధాన రహదారిపై బహిరంగ మలవిసర్జన చేసిన వారికి 5వందల రూపాయలు జరిమాన విధించే విదంగా పంచాయతీ నుండి హెచ్చరిక జారీ చేయించారు. కార్యక్రమంలో మండల తెలుగుయువత అధ్యక్షులు కూచెట్టి భానుప్రకాష్,పంచాయతీ జనసేన నాయకులు దూబ భాస్కరరావు,పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణం కోసం ప్రతీ శనివారం సత్సంగం శ్రీహరి శర్మ

**లక్కవరపుకోట, జూలై 14, మేజర్‌న్యూస్:** మండలములోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లో ప్రతీ శనివారం సత్సంగం (ధార్మిక )కర్యక్రమం నిర్వహించ తలపెట్టి నట్లు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ తెలిపారు ఈ కార్యక్రమం లోక కళ్యాణము కోసం మాత్రమే కాకుండా హిందూ ధర్మ పరిరక్షణ ప్రజలలో ధార్మిక భావన పెంపొందించడము కోసం చేస్తున్నామని ఆయన తెలిపారు ఈ సత్సంగం ప్రతి శనివారం ఎవరు కోరుకుంటారో వారి పేర్లు లాటరీ తీసి ఎవరి పేరు వస్తే వారి ఇంటిలో ఈ సత్సంగ్ నిర్వహిస్తామని దీనికి పెద్ద గా ఖర్చులేకుండా సామాన్యులు కూడా సులభంగా నిర్వహించుకునే లా పూజా విధానాలు నిర్ణయించినట్లు ఆయన తెలిపారు ఈ సత్సంగ్ పూజలో దేవుని పటాలు అక్కడ నైవేద్యంగా ఒక ప్రసాదం మాత్రమే భజనలో పూజలో పాల్గొన్న వారికీ అందించడం జరుగుతుందని ఈ సత్సంగ్ సాయంత్రం 6.45 ఓంకార మంత్రం తో ప్రారంభించి గణపతి ప్రార్ధన హరేరామ సంకీర్తన బజగోవింద నామాలతో కొనసాగి చివరగా ఒక మహాత్ముని దివ్య చరిత తెలియజేయడం ద్వారా రాత్రి 8 గంటలకు ప్రసాద పంపిణీ తో పూజా కార్యక్రమాలు ముగించడం జరుగుతుందన్నారు ప్రతి నెల ఈ సత్సంగ్ వివరాలు ముందుగానే శ్రీ గురు బృందం గ్రూప్ లో తెలియ జేస్తామన్నారు జులై నెల 13 వ తేదీ శనివారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు భక్తులు ఈ అవకాశం సద్వినియోగం

## మోద సాయి నగర్ వీధిలో వర్షా దొంగతనాలు

### మండల కేంద్ర వాసులు బెంబేలు

**పెదబయలు, జూలై 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోగల మొదసాయి గర్ విది లో వరుస దొంగతనాలు జరుగుతుండడంతో మోద సాయి నగర్ వీధి ప్రజలతోపాటు మండల వాసులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు . ఇల్లు విడిచి ఒక పూట బయటికి వెళ్లామన్న వరుస దొంగతనాలు జరుగుతుండడంతో తమ ఇళ్లపై కూడా ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు మండల కేంద్రంలో సీసీ కెమెరాలు నిఘా అలాగే పోలీస్ గస్తీ నిరంతరం జరుగుతున్న కూడా వరుస దొంగతనాలు జరుగుతుండడం పోలీసులకు సవాలుగా మారాయి. గత 15 రోజుల నుండి మొద సాయి నగర్ వీధిలో నాలుగు దొంగతనాలు జరిగాయి నిక్కుల గంగాధరం ఉపాధ్యాయులు ఇంటిలో చొరబడి దొంగలు బంగు ,వెండి, ఆభరణాలు దొంగలించిపోయారు. లంక మూర్తి హెల్త్ అసిస్టెంట్ వారి ఇంటిలో దొంగలు చొరబడి బంగారు వెండి అభరణాలు దోచుకుపోయారు అలాగే జంపర్ అంగి పార్వతమ్మ జూనియర్ అసిస్టెంట్ వారింట్లో కూడా దొంగల చేరబడి కంచు ఇత్తడి సామాగ్రి దోచుకుపోయారు. శనివారం రాత్రి చిట్టపులి సురేష్ పడాల్ టీచర్ ఇంటిలో నిద్రిస్తున్న దొంగల రహస్యంగా చొరబడి విలువైన వస్తువులు దోచుకుపోయారు. 15 రోజులు యావదిలో వరుస నాలుగు దొంగతనాలు జరగడంతో పోలీసులు కంటికి కనిపించకుండా దొంగలు దొంగతనాలకు పాల్పడుతున్నారు. చోరీకి గురి అయిన సురేష్ పడాల్ ఇంట్లో పోలీస్ క్లూస్ టీం వచ్చి వేలిముద్రలు ఆదివారం ఉదయం సేకరించాయి. పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలో వరుస దొంగతనాలు జరుగుతుండడం రాత్రిపూట పోలీస్ గస్తీ ఏమవుతున్నాయని పలువురు పెదవిరుస్తున్నారు. ఏదేమైనాప్పటికీ ఇప్పటికైనా పోలీసులు రాత్రిపూట గస్తి పెంచి దొంగతనాలు పునరుత్వం కాకుండా చూడాలని మండలవాసులు కోరుతున్నారు.

## సెవెన్ హిల్స్‌ను కొనుగోలు చేసిన ఎంజిఎం హెల్త్‌కేర్

**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** ప్రఖ్యాత మల్టీ-స్పెషాలిటీ క్వాటర్నరీ-కేర్ హెల్త్‌కేర్ గ్రూప్, ఎంజీఎం ఈరోజు కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియలో సెవెన్‌హిల్స్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సెవెన్‌హిల్స్ హాస్పిటల్, విశాఖపట్నంను కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. ఈ కొనుగోలుతో, ఎంజీఎం హెల్త్‌కేర్ గ్రూప్ మొదటి ఆసుపత్రిని ప్రారంభించిన 5 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో 1000 కంటే ఎక్కువ పడకల మైలురాయిని సాధించింది. కొనుగోలు గురించి వ్యాఖ్యానిస్తూ, డాక్టర్ ప్రశాంత్ రాజగోపాలన్, డైరెక్టర్, ఎంజీఎం హెల్త్‌కేర్ ఇలా అన్నారు, "ఎంజీఎం హెల్త్‌కేర్, సెవెన్‌హిల్స్ ఆసుపత్రిని వ్యూహాత్మకంగా కొనుగోలు చేయడం చెన్నై వెలుపల కూడా మా ఉనికిని విస్తరించాలనే మా ప్రయత్నాన్ని, మరియు నాణ్యమైన, సరసమైన మరియు వ్యక్తిగతీకరించిన ఆరోగ్య సంరక్షణను అందించాలనే మా లక్ష్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుందన్నారు. విశాఖపట్నంలో గొప్ప వారసత్వం కలిగిన గౌరవనీయ సంస్థ అయిన సెవెన్‌హిల్స్‌తో భాగస్వామ్యం ద్వారా, మేము వైజాగ్ తో పాటు పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఒడిశా మరియు ఛత్తీస్‌గఢ్‌లోని రోగులకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కొనుగోలు ఎంజిఎం హెల్త్‌కేర్ యొక్క భౌగోళిక విస్తరణ వ్యూహానికి అనుగుణంగా ఉంది. తద్వారా నిబద్ధతతో, మేము మా సామర్థ్యాలను మరింత మెరుగుపరుస్తూ, రోగులకు గొప్ప ఆరోగ్య సంరక్షణను అందించడానికి తోడ్పడుతుందని చెప్పారు.

## సంస్కారం వంతమైన జీవితమే సుఖప్రదం శ్రీహరి శర్మ



**లక్కవరపుకోట, జూలై 14, మేజర్‌న్యూస్:** మానవుని జీవితం ఎప్పుడైతే సంస్కార వంతంగా ధర్మ బద్ధముగా వెళుతుంది అటువంటి వ్యక్తి మాత్రమే సుఖప్రద మయిన జీవితాన్ని జీవించడం జరుగుతుందని వేద పండితులు అక్కా జోస్యుల శ్రీహరి శర్మ అన్నారు ఆదివారం సుఫద ఆశ్రమం లో విద్యార్థులకు ఆయన అద్వర్యం లో తరగతులు జరిగాయి ప్రతి ఆదివారం ఈ సుఫద తరగతులు నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు తెలుగు సంస్కృత భాష నేర్చుకునే విదానము వివరించడము తో పాటు భారతీయ సంస్కృతి సంప్రదాయాల విశిష్టతను వివరించారు నైతిక విలువలు అంటే ఏమిటి మనిషి మానవత్వాన్నీ ఎందుకు కలిగి ఉండాలో విద్యార్థులకు వివరించారు విద్యార్థి దశ నుంచి వీరిలో ఈ నైతిక మానవత విలువలు నింపడం ద్వారా రాబోయే తరం భవిష్యత్తు ధర్మమయం అవుతుందనే ఆశ తో ఈ తరగతులు నిర్వహించి మార్పు కోసం ప్రత్నిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ తరగతులలో 1 నుంచి 10 వతరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

## బూర్లె శ్రీను తప్పులకు శిక్ష అనుభవించక తప్పదు

### కొత్తూరు మండల దేశం నేతలు ధ్వజం



**కొత్తూరు, జులై 14, మేజర్‌న్యూస్:** వైకాపా జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదని కొత్తూరు మండలదేశం పార్టీ నాయకులు అన్నారు. ఆదివారం మండలం లోని మెట్టూరు లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నీవు నిజాయితీ పరుడువైతే పోలీస్ స్టేషన్ లో రౌడీ షీట్ ఎందుకు ఓపెన్ చేశారని వారన్నారు. ని కుటుంబ సభ్యులపేరుమీద అక్రమ కట్టడాలు నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ భూములు పట్టాలు చేసుకొన్నది నీవు కాదా అని వారు ప్రశ్నించారు. నిర్వాసితుల ప్యాకేజి అక్రమాలుపై విజిలెన్స్ అధికార్లు దర్యాప్తు జరిపి కోటి, ఐదు లక్షలు రికవరీ కట్టమనడం వాస్తవం కాదా అన్నారు. చేసిన తప్పులకు శిక్ష అనుభవించక తప్పదాన్నారు. నోరు అదుపులో పెట్టుకొనక పోతే మూల్యం చెల్లించక తప్పదాన్నారు. కార్యక్రమం లో మాతల గాంధీ, సర్పంచ్ లు అదపాక శంకర్ , కోయిలాపు శ్రీనివాస రావు, అరుబోలు దసరథ రావు, తీమర జగదీశ్వరరావు, వావిలపల్లి వెంకటరమణ, టోంపల తిరుపతి రావు ముగితి కృష్ణ, పెద్దిన అమర్నాద్, బర్రె గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ హత్యకి ప్రయతించిన వ్యక్తి చికిత్స పొందుతూ



**లక్కవరపుకోట, జూలై 14, మేజర్‌న్యూస్:** మండలం లోని కోన మశివాని పాలెం గ్రామానికి చెందిన అనుబోతు అప్పలరాజు( 40) అనే వ్యక్తి 12 వ తేదీన పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకునేందుకు ప్రయత్నించగా గమనించిన బంధువులు ఎస్ కోట ప్రభుత్వాసుపత్రికి తరలిలించగా పరిస్థితి విషమంగా వుండడము తో అక్కడి నుంచి కె జి ఎచ్ కి వైద్యులు రెఫెర్ చేయడము తో అక్కడ చికిత్స పొందుతూ 14 వ తేదీ న మృతి చెందినట్లు కేసు దర్యాప్తు చేస్తున్న ఎచ్ సి త్రిమూర్తులు తెలిపారు మృతుని భార్య రమ్య ఇచ్చిన పిర్యాదు ప్రకారం మృతుడు అప్పలరాజు గత కొన్నేళ్లుగా అనారోగ్యం తో భాద పడుతున్నాడని వైద్యులు దగ్గరకు తిప్పుతున్నామని 12 వ తేదీ మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయం లో ఆత్మహత్యకు ప్రయతించాడని ప్రక్క ఇంటివారు గమనించి అందించిన సమాచారం మేరకు వెంటనే వచ్చి ఎస్ కోట తరలించామని అక్కడి నుంచి కె జి ఎచ్ కి తరలించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎచ్ సి తెలిపారు.

## పాతపట్నంలో నూతన వరవడికి ఎమ్మెల్యే శ్రీకారం

### జిల్లా దళిత సంఘాల జెఎసి నేత చుక్కా రాంబాబు



**కొత్తూరు, జులై 14, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం లో తన సొంత ఖర్చులు తో ఉచితడియస్సీ కొచ్చింగ్ సెంటర్ ప్రారంభించి ఎమ్మెల్యే గామామిడి గోవిందరావు నూతన వరవడి సృష్టించారనిజిల్లా దళిత సంఘాల జె ఎ సి జాయింట్ సెక్రటరీచుక్కా రాంబాబు ఒక ప్రకటన లో వెల్లడించారు.గతంలో ఇలాంటి కోచింగ్ సెంటర్లు ఉంటే తనలాంటి వారుఎన్నో ఉద్యోగాలు పొంది ఉండేవారని ఆయనన్నారు.కొచింగ్ కేంద్రాలు లేక, అప్పట్లో సరైన ఆదరణ, ప్రోత్సాహం లేక ఎంతోమంది విధ్యార్థులు వయస్సుమించిపోవడం వలన నిరుద్యోగులు గ మిగిలి పోయారాని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఐదేళ్ల వైయస్సార్ ప్రభుత్వం ఒక్క డియస్సీ తీయకపోవడంతో వేలాది మంది నిరుద్యోగ యువత డియస్సీ కి వయస్సు దాటిపోవడంతో బి ఇ డి లు, డి ఎడ్ లు అనర్హులు గా మిగిలి పోరారని అన్నారు. ఇటువంటి తరుణంలో కూటమి ప్రభుత్వం మెగా డియస్సీ ప్రకటించి నిరుద్యోగ యువతకు తీపి కబురు చెప్పిందని అన్నారు. ఇటువంటి తరుణంలో ఎమ్మెల్యేమామిడి గోవిందరావు సహృదయం తో నిరుద్యోగ పేద యువత కోసం నియోజకవర్గ కేంద్రంలో డియస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు. ఇటువంటి నిర్ణయాలు తో ప్రజల అభిమానం చూరగొంటారని అన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

**సంతబొమ్మాళి, జూలై 14, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడ గ్రామలో పేకాట ఆడుతున్న ఆరుగురిని పోలీసుల అరెస్ట్ చేశారు. గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారు సమాచారం రావడంతో ఎస్సై కిషోర్ వర్మ సిబ్బందితో కలిసిఆదివారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఆరుగురుని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 2600 నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## ఘనంగా సుదర్శన హెూమంలు

**ప్రముఖ యజ్ఞ,యాగకర్త ఎస్ వి ఎల్ ఎన్ శర్మ యాజి పర్యవేక్షణలో కార్యక్రమం**



**గరుగుబిల్లి, జూలై 14, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సుదర్శన హెూమములు కార్యక్రమమును ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొని సుదర్శన హెూమములు జరిపించుకున్నారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సుదర్శన హెూమములు కార్యక్ర మంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగకర్త, అసంఖ్యా క దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ పర్యవేక్షణలో రుత్వికులు సత్తె నరసింహాచార్యులు సుదర్శన హెూమంలు కార్యక్రమమును నిర్వ హించడ%శీ% జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. పలు ప్రాంతాల కు చెందిన భక్తులు హెూమములు కార్యక్రమంలో కురుపాం తదితర అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమం లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును అందజేశారు.

## మార్కొండపుట్టిలో అరటి తోటలు ధ్వంసం చేసిన ఏనుగులు

**-పరిశీలించిన వి ఆర్ ఓ మాధలింగి ధనుంజయరావు**
**-అరటి పంటను ధ్వంసం చేయడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు**



**గరుగుబిల్లి, జూలై 14, మేజర్‌న్యూస్:** మార్కొండపుట్టి నిర్వాసిత గ్రామంలో పలువురు రైతులకు చెందిన అరటి తోటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. దీంతో తీవ్ర నష్టాలకు గురయ్యామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొద్ది రోజుల్లో అరటిపంట చేతికందుతుందన్న సమయంలో ఏనుగులు అరటి తోటను ధ్వంసం చేయడంతో తీవ్ర నష్టాలకు గుర య్యామని రైతులు పేర్కొంటు న్నారు. అదే విధముగా గ్రామానికి చెందిన రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్నారు. తక్షణమే ఈప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టా లని డిమాండ్ చేస్తున్నారు. ఏనుగు లు అరటి పంటను ధ్వంసం చేసిన విషయం తెలుసుకున్న గ్రామ రెవెన్యూ అధికారి మాదలింగి ధనంజయరావు ఆదివారం ఉద యం పరిశీలించారు. దాదాపు 6 ఎకరాలు మేర అరటి పంటను ఏనుగులు ధ్వంసం చేశాయని వి ఆర్ ఓ పేర్కొన్నారు. పంట నష్టం వివరాలను మండల తహసిల్దార్ కార్యాలయం అధికారులకు తెలియ జేయనున్నామని చెప్పారు.

## వరినారు మళ్ళుకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**-ప్రకృతి వ్యవసాయం మెంటర్ అప్పలనాయుడు వెల్లడి -నారు మడులు తెగుళ్ళు రాకుండా ద్రవ జీవామృతం పిచికారి చేయాలి**



**గరుగుబిల్లి, జూలై 14, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పండించేలా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తగు చర్యలు చేపడుతున్నారు. వరి నారు మడులకు తెగుళ్లు ఆశించకుండా ఉండేలా ద్రవ జీవామృతం పిచికారి చేయాల్సి ఉందని ప్రకృతి వ్యవసాయం మెంటర్ మరడాన అప్పలనాయుడు తెలిపారు. సేంద్రియ ఎరువుల తయారీపై రైతులకు ఎప్పటికప్పుడు అవగా హన కల్పించడం జరుగుతోందని అప్పలనాయుడు తెలిపారు. సేంద్రియ ఎరువులు తయారీ విధానంపై రైతులకు అవసరమైన సూచనలు సలహాలను అందజేస్తు న్నామన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి నారుమళ్ళకు తెగుళ్లు ఆశించకుండా ఉండేలా రైతులకు అవసరమైన సూచనలు , సలహాలను అందజేయడం జరుగు తుందని పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు పండించేలా చర్యలు చేపడుతున్నామన్నారు.

## ఏకగ్రీవంగా నర్సీపట్నం సిటీ క్లబ్ నూతన కార్యవర్గం



**నర్సీపట్నం అర్బన్, జూలై 14, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం సిటీ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. సిటీ క్లబ్ అధ్యక్షునిగా పల్లా దొరబాబు, కార్యదర్శిగా పెదిరెడ్ల చింటూ, కోశాధికారిగా బొంతు రమేష్, సభ్యులుగా లంక ప్రసాద్, పెదిరెడ్ల నాగేశ్వరరావు, ధనిమిరెడ్డి మధు, మునుకోటి కృష్ణ, ప్రగడ మంగరాజు, పరవాడ బ్రహ్మలింగస్వామి, కొత్తపల్లి రఘునాథ్, ఇటంశెట్టి వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు క్లబ్ సభ్యులు, పట్టణంలోని ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## చదవటం మా కిష్టం



**పాలకొండ, జూలై 14, మేజర్‌న్యూస్:** శాఖా గ్రంథాలయం, పాలకొండ. చదవటం మా కిష్టం కార్యక్రమంలో భాగంగా పుస్తక పఠనం లో పాఠకులు పాల్గొన్నారు. గ్రంథాలయం ముందున ఎంత కంపుగా వున్నా,అక్కడ నగర పంచాయతీ వారు పాక్షిక డంపింగ్ యార్డు లాగా చేసినా పాఠకులు ఎక్కువ మంది పాల్గొన్నారు. పాఠకులు కొందరు మాట్లాడుతూ కనీసం రహదారి ఐనా సరిగ్గా వుండదు ఇక్కడే మల మూత్ర విసర్జన చేస్తున్నారు. టాంక్ నిండిన తర్వాత నీరు గ్రంథాలయం చుట్టు పక్కల నిలబడి పోతుంది. ఉద్యోగాల కోసం చదువుతున్న విద్యార్థులు ఎలా వస్తారని వయో వృద్ధులు అడుగుతున్నారు.సహాయకుడు ఈశ్వర్ కూడా వున్నారు.

# ముగిసిన పశుగ్రాస వారోత్సవాలు

**-మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ వెల్లడి -పశుగ్రాసం వేయడంవల్ల పాలు దిగుబడి అధికం**



**గరుగుబిల్లి, జూలై 14, మేజర్‌న్యూస్:** మండల పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. పశుగ్రాస వారోత్స వాలు సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పశువైద్య సిబ్బంది పశుగ్రాస వారోత్సవాలు యొక్క ఆవశ్యకత గురించి పాడి రైతులకు తెలియ జేశారు. రైతులు తమ పాడి పశువులకు మేలు జాతి పశుగ్రా స%శీ%ను అందించాలని పశుగ్రాస వారోత్సవాలు సందర్భంగా రైతుల కు సూచించారు. అదేవిధంగా పాడి పశు వులకు మేలు జాతి పశుగ్రాస మును అందించడం వల్ల పాల ఉత్పత్తి పెరుగుతుందని రైతులకు తెలియజేయడం జరిగిందని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. అదే విధంగా పశువులకు కావలసిన విటమిన్లు ఖనిజ లవణాలు, లభ్యమై పాలలో వెన్న శాతం పెరుగుతుందని వివరించడం జరిగిందన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశుగ్రాస విత్తనాలను రాయితీపై పంపిణీ చేయడం జరుగుతుందని డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు.

# ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీలను అమలు చేయాలి

**సిపిఐ నాయకులు రాజాన దొరబాబు**

**కె కోటపాడు, జూలై 14, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి వదిలిపెట్టకుండా అమలు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. ఆదివారం కె కోటపాడు లో మండల సిపిఐ కార్యదర్శి గొర్లె దేవుడు బాబు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దొరబాబు మాట్లాడుతూ ఎన్నికల్లో కూటమి పార్టీలు అనేక హామీలు ప్రకటించి విజయం సాధించాయని ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేయాలని అన్నారు. మండలంలో పాత వలస నుండి సూది వలస రోడ్డుకు గతంలో నిధులు మంజూరయ్యాయని అధికారులు తక్షణమే ఈ రోడ్డును పూర్తి చేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా రైతు సమస్యలపై గ్రామాల వారీగా రైతులను చైతన్యపరచడానికి మూడు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మండలంలో సిపిఐ పార్టీ బలోపేతం పై సమావేశంలో చర్చించారు. వచ్చే నెల ఆరవ తేదీన నర్సీపట్నంలో జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నామని ఆ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతున్నారని



అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు మండల కార్యదర్శి గొర్లె దేవుడు బాబు, సీనియర్ సిపిఐ నాయకులు వేచలపు కాసుబాబు , మండల కమిటీ సభ్యులు రెడ్డి అప్పలనాయుడు, సీమసిరి సూర్యనారాయణ , చప్పా కోటి, సీమసిరి రామనాయుడు, పొంతపల్లి రామారావు, దమ్ము ముత్యాల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కోట్లు ఖర్చుచేసినా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల

# వినియోగంలోకి రాని బాలికల వసతి గృహం



**పద్మనాభం, జూలై 14, మేజర్‌న్యూస్:** మండలంలో రెడ్డిపల్లి గ్రామంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల వసతి గృహం గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిరుపయోగంగా పడి ఉంది. అయితే బాలికల సౌకర్యార్థం 2019వ సంవత్సరంలో సుమారు రెండు కోట్ల రూపాయలతో అప్పటి టీడీపీ ప్రభుత్వం రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఎన్ టి ఆర్ కాలనీ వద్ద ఈ వసతి గృహంను నిర్మించారు. అయితే ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వ పాలకులు ఈ వసతి భవనం వైపు కన్నెత్తి చూడలేదు.దీంతో ఈభవనం ఐదు సంవత్సరాల పాటు వినియోగంలోకి రాక నిరుపయోగంగా ఉంది. టీడీపీ ప్రభుత్వం నిర్మించిన భవనం తమకెందుకని గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకర గిరిబాబు, సీనియర్ వైసీపీ నాయకుడు సిరుగుడి ఆదిబాబు,అప్పటి భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావులు ఈ భవనంను పట్టించుకోలేదు. దీమతో భవనాలను వినియోగంలోకి తీసుకురావడంలో కూడా వైసీపీ నాయకులు రాజకీయ వివక్షత చూపారని ఒక అపవాదును మూటగట్టుకున్నట్లు ఈ భవనం రుజువు చేసిందని పలువురు ఆరోపిస్తున్నారు.అయితే ఆనాడు నిర్మించిన టీడీపీ ప్రభుత్వం , అదే ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రస్తుతం అధికారంలోకి వచ్చారు. త్వరలోనే ఈ రెడ్డపల్లి బాలికల వసతి గృహంను ప్రారంభించి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అమ్మ హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో రక్తదానంపై అవగాహన సదస్సు

**బుచ్చయ్యపేట, జూలై 14, మేజర్‌న్యూస్:** రక్తదానం సామాజిక బాధ్యత అని ఉత్తరాంధ్ర రక్తదాన ప్రచార కర్త, వందే భారత్ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ వినోద్ బాలు అన్నారు. అమ్మ హెల్పింగ్ హార్ట్స్ ఆధ్వర్యంలో వచ్చే అక్టోబర్ 2 న వడ్డాది లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం వడ్డాది లో రక్త దానం పై అవగాహన సదస్సు నిర్వహించారు. రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగు పడుతుందన్నారు. అనేక వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అన్నారు. రెండేళ్ల క్రితం వడ్డాది లో నిర్వహించిన క్యాంప్ 567 యూనిట్లు సేకరించామని గుర్తు చేశారు. ఈ దఫా 1000 యూనిట్ల రక్తం సేకరించమే లక్ష్యం అన్నారు. తద్వారా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సాధించవచ్చున్నారు. టౌన్ వైసీపీ అధ్యక్షుడు దొండా నారాయణమూర్తి మాట్లాడుతూ అమ్మ హెల్పింగ్ హార్ట్స్ చేస్తున్న నిస్వార్థ సేవను అభినందించారు. బ్లడ్ డొనేషన్ క్యాంప్ విజయవంతానికి సమిష్టిగా కృషి చేద్దామన్నారు. తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగిరిశెట్టి శ్రీరామ మూర్తి



మాట్లాడుతూ సంస్థకు భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పాల్గొన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేసిన అంగన్వాడి కార్యకర్తలుపై ఫిర్యాదు

**-మానసిక క్షోభకు గురి -ఏపీ అంగన్వాడీ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షురాలు బలగ రాధ**



**సాలూరు, జూలై 14, మేజర్‌న్యూస్:** ఏపీ అంగన్వాడీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు బలగ రాధ పై సాలూరు పట్టణానికి చెందిన ఇద్దరు అంగన్వాడి కార్యకర్తలు చేసిన తప్పుడు ఆరోపణల ఫిర్యాదులపై ఆదివారం స్థానిక సాలూరు పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడీ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షురాలు బలగ రాధ మాట్లాడుతూ శనివారం ఆదివారం పలు దినపత్రికలలో వచ్చినటువంటి తప్పుడు వార్తలు పై స్పందిస్తూ తప్పుడు ఆరోపణల చేస్తూ మంత్రి గుమ్మిడి సంధ్యారాణికి మరియు సాలూరు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. నేను సాలూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్తల వద్ద నుండి ఎటువంటి వసూళ్లు చేయలేదని ఆమె తెలిపారు.

అలాగే ఆర్థిక సహాయం కొరకు నా వద్దకు వచ్చిన వారికి ఆర్థిక సహాయం అప్పు రూపంలో ఇవ్వడం జరిగింది. అయినప్పటికీ ఆర్థిక సహాయం పొందే వారి వద్ద నుండి అధిక వడ్డీ రూపంలో ఎవరి దగ్గర గాని తీసుకోవడం జరగలేదని వివరించారు. ఇలాంటి తప్పుడు వార్తలు తప్పుడు ఫిర్యాదుల వలన నా కుటుంబ పరువుకు భంగం వాటిల్లిందని, సమాజంలో అవమానం జరిగిందని అన్నారు. నాపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫిర్యాదు చేసిన ఇలాంటి వారిని సమగ్ర దర్యాప్తు నిర్వహించి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని నాకు తగు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, జూలై 14, మేజర్‌న్యూస్:** జర్నలిస్టులు పాత్రికేయ విలువలు పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అయన పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకుల పర్యటనలో భాగంగా స్థానిక ఎన్జీఓ హెూంలో ఏపీ డబ్ల్యూజె ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, తమ కలంతో సమాజాన్ని మేల్కొలిపే జర్నలిస్టులు కూడా గత అయిదేళ్లలో చాలా కష్టాలు అనుభవించారని ఆవేదన వ్యక్తం చేసారు. సొంత చానెల్స్, పేపర్లకు ప్రయోజనం కల్పించిన ప్రభుత్వం మిగిలిన పాత్రికేయ రంగాన్ని పక్కన పెట్టిందన్నారు. సమాజంలో జరుగుతున్న దారుణాలు, అవినీతిని వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పాత్రికేయులదే నన్నారు. గత పాలకుల నిరంకుశ విధానాలతో అస్తవ్యస్తంగా మారిన రాష్ట్ర అభివృద్ధికి జర్నలిస్టులు సహకరించాలని కోరారు. పాత్రికేయులకు టీడీపీ మొదటి నుంచి సముచిత గౌరవం ఇస్తోందని, కూటమి ప్రభుత్వంలోను అదే గుర్తింపు, గౌరవం కల్పిస్తుందని చెప్పారు. వారి సంక్షేమానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జర్నలిస్ట్ హెల్త్ స్కీం ను పొడిగించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఏపీ డబ్ల్యూజె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ ఏ జె జాతీయ నాయకులు జి. ఆంజనేయులును ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా సత్కరించగా, ఫెడరేషన్ ప్రతినిధులు, జర్నలిస్టులు ఎమ్మెల్యే గొండు శంకర్ ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ డబ్ల్యూజె ఎఫ్ విశాఖ అర్బన్ అధ్యక్షులు పి. నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వరరావు, జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నేడు మండల అధికారులతో ఎమ్మెల్యే జగదీశ్వరి సమీక్ష

**-ఎంపీడీవో పైల సూర్యనారాయణ వెల్లడి**
**-మండలస్థాయి అధికారులు విధిగా హాజరు కావాలి**



**గరుగుబిల్లి, జూలై 14, మేజర్‌న్యూస్:** కురుపాం నియోజక వర్గం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి సోమవారం మండలస్థాయి అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహిం చనున్నారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణ తెలిపారు. ఈమేరకు శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మండల స్థాయి అధికా రులతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో సమగ్ర సమాచారంతో ఆయా శాఖల అధికారులు హాజరు కావాల్సి ఉందని పేర్కొన్నారు. సమావేశానికి విధిగా మండల స్థాయి అధికారులు మధ్యాహ్నం మూడుగంటలకు మండల పరిషత్తు అభివృద్ధి కార్యాల యముకు హాజరు కావాలని ఎంపీడీవో సూర్యనారా యణ పేర్కొ న్నారు. శాఖల వారీగా అధికారులతో ఎమ్మెల్యే జగదీశ్వరి సమీక్ష నిర్వ హించనున్నారని తెలిపారు.

## మానవ హక్కుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉదయ్ శంకర్



**ఆనందపురం, జూలై 14, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం లోడగలవానిపాలెం గ్రామ పంచాయతీకి చెందిన మామిడి ఉదయ్ శంకర్ ను మానవ హక్కుల జాతీయ అధ్యక్షులు షేక్ సిరాజుద్దీన్ ఆంధ్ర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్లిక్ రిలేషన్ విభాగానికి నియమించడం జరిగింది. ఉదయ్ శంకర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్లో స్థానం కల్పించినందుకు, జాతీయ చైర్మన్ షేక్ సిరాజుద్దీన్ కు అలాగే మానవ హక్కుల కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఎపిఎల్ ఛాంపియన్స్ వైజాగ్ వారియర్స్‌కు 10 లక్షల నజరానా

**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** ఆంధ్రా ప్రీమియర్ లీగ్ 2024లో వైజాగ్ వారియర్స్ ఛాంపియన్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. విశాఖపట్నంలోని ఎ సీ ఎ -వి డి సీ ఎ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్‌లో వైజాగ్ వారియర్స్ ఉత్తరాంధ్ర లైయన్స్ తో తలపడింది. 13 జూలై 2024న జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వైజాగ్ వారియర్స్ 190 పరుగుల సవాలు లక్ష్యాన్ని నిర్దేశించింది. ధీటైన ప్రయత్నం చేసినప్పటికీ, ఉత్తరాంధ్ర లయన్స్ 16.3 ఓవర్లలో 102 పరుగులకు ఆలౌటైంది, వైజాగ్ వారియర్స్ 87 పరుగుల విజయాన్ని అందుకుంది. వైజాగ్ వారియర్స్ సహ-యజమాని, లైఫ్‌స్పాన్ యజమాని అయిన డాక్టర్ నరేంద్ర రామ్, వారి అద్భుతమైన ప్రదర్శనకు ప్రశంసల చిహ్నంగా జట్టుకు రూ. 10 లక్షల నగదు బహుమతిని ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేంద్ర రామ్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు, వైజాగ్ వారియర్స్ జట్టు సభ్యులకు, క్రీడా సిబ్బందికి, మీడియా, స్పాన్సర్లకు తన అభినందనలు తెలిపారు. డాక్టర్ నరేంద్ర రామ్ జట్టు వెనుక ఒక ముఖ్యమైన ప్రేరణ శక్తిగా ఉన్నారు. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో. తొలుత బ్యాటింగ్ చేసిన వైజాగ్ వారియర్స్ అశ్విన్ హెబ్బార్ 56 బంతుల్లో 91 పరుగులు, మునీష్ వర్మ 27 బంతుల్లో 37 పరుగుల మద్దతుతో అద్భుతమైన స్కోరు 189/5 స్కోరు చేసింది. బౌలింగ్‌లో పి మణికంఠ గంగాధర్ 3/17తో ఆకట్టుకోగా, కె. సుదర్శన్, జాగర్లపూడి రామ్ చెరో 2 వికెట్లు తీశారు. అత్యద్భుత ఆటతీరుతో అశ్విన్ హెబ్బార్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. టోర్నీ మొత్తం, అశ్విన్ హెబ్బార్ 456 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు, కె సుదర్శన్ 14 వికెట్లతో బౌలింగ్ చార్టులలో అగ్రస్థానంలో ఉన్నాడు. అశ్విన్ హెబ్బార్ గౌరవనీయమైన ఆరెంజ్ క్యాప్‌ను కూడా పొందాడు, ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్‌గా ఎంపికయ్యాడు.

## కిడ్నీ బాధితులకు ఆర్థిక సాయం



**సంతబొమ్మాళి, జూలై 14, మేజర్‌న్యూస్:** నిరుపేద రోగులకు 'వి ఫర్ నీడ్ అసోసియేషన్, అమెరికా' ఆర్థిక సహాయం. కిడ్నీ వ్యాధి తో బాధపడుతు ఇటీవల వైజాగ్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న ఆముదాలవలసకు చెందిన గయ సందీప్ కు వి ఫర్ నీడ్ అసోసియేషన్ (అమెరికా ) 10వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించింది. ఆపరేషన్ అనంతరం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో బాధితునికి సంతబొమ్మాళి మండలం యరకన్నపేట కాలని కి చెందిన ఇచ్ఛాపురం లచ్చయ్య కు 10వేల రూపాయలు , వల్లేవలస గ్రామానికి చెందిన డయాలసిస్ పేషెంట్ దుర్గారావు కు 10వేల రూపాయలు వి ఫర్ నీడ్, సంస్థ అందించారు. పై ముగ్గురు బాధితులకు ఈ సహాయాన్ని మనబడి వెల్ఫేర్ అసోసియేషన్ వల్లేవలస సభ్యులు ఆదివారం అందించారు.ఈ కార్యక్రమంలో మనబడి అసోసియేషన్ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు మాస్టర్, గేదెల శివారెడ్డి, ఇప్పిలి. అప్పన్న, రావాడ.గోవిందరావు లు పాల్గొన్నారు.

## కొత్తమ్మతల్లికి వెండి వస్తువులు కానుకగా అందజేసిన జడ్జి ప్రియ



**కోటబొమ్మాళి, జూలై 14, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ కొత్తమ్మతల్లికి నరసన్నపేట జూనియర్ సివిల్ కోర్టు జూనియర్ జడ్జి చందక హరిప్రియ 263 గ్రాముల 200 మిల్లి గ్రాములు బరువు గల సుమారు రూ. 26 వేలు విలువ కలిగిన వెండి వస్తువులు పంచపాత్ర, ఉద్దరిణిలు కానుకగా ఆదివారం అమ్మవారి సన్నిదిలో ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణకు అందజేశారు. కలిగిన వెండి వస్తువుల్కెన ఉద్దరిని, పంచపాత్రలు అమ్మవారికి కానుకగా అందజేశారు. వీరికి ఆలయ ఈవో ఆధ్వర్యంలో అలయ అర్చకులు రాజేష్ అమ్మవారికి ప్రేత్యక పూజలు నిర్వహించి అమ్మవారి విశ్టితను వివరించి ప్రసాదం అందజేశారు. అమె వెంట పలువురు న్యాయవాధులు ఉన్నారు.

## సారా స్థావరాలపై పోలీసుల దాడులు



**మెలియాపుట్టి, జూలై 14, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని ముకుందాపురం గ్రామంలో డిటిఎఫ్, ఎస్ఈబి, ఇంటెలిజెన్స్ బృందాలు సారా తయారీ స్థావరాలపై ఆదివారం ముమ్మర దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 1500లీటర్ల పులిసిన బెల్లపు ఊటలను ధ్వంసం చేశారు. 30లీటర్ల నాటుసారాను ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించిన ప్లాస్టిక్ డ్రమ్ములు, తపేలాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో టెక్కలి ఎస్ఈబి సిఐ. రాజశేఖర్ నాయుడు, మెళియాపుట్టి ఎస్సై రాజేష్, ఎస్ఈబి ఎస్సై గణేష్ పలువురు సిబ్బంది ఉన్నారు.

## శ్రీరామ అలంకరణలో జగన్నాథ స్వామి దర్శనం



**చోడవరం, జూలై 14, మేజర్‌న్యూస్:** పట్టణంలోని పురాతన ఆలయం శ్రీదేవి భూదేవి సమేత కేశవ స్వామి ఆలయ ప్రాంగణం ఇంద్రజ్యమనంలో బలబద్ర, సుభద్ర, సమేత జగన్నాథ స్వామి దశ అవతార విశేష అలంకరణలో భాగంగా ఆదివారం శ్రీరామ అలంకరణలో జగన్నాథ స్వామి దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామచార్యులు ఆధ్వర్యంలో జగన్నాథ స్వామిని శ్రీరామునిగా అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కాగా నేడు సోమవా రం శ్రీకృష్ణ అలంకరణలో జగన్నాథ స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

## ముళ్ళతుప్పలు తొలగింపు



**భీమునిపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** పరిసరాల పరిశుభ్రతే ధ్యేయంగా రహదారికి ఇరువైపులా ముళ్లతుప్పలను తెదేపా నాయకులు జెసిబి తో తొలగించారు. విశాఖ జిల్లా భీమునిపట్నం మండలం అమనాం తెదేపా అధ్యక్షులు చుక్క ఆదిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు రహదారికి ఇరువైపులా ముళ్ళతుప్పలను జెసిబితో తొలగించారు. నియోజవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశాలతో తెదేపా మండల అధ్యక్షులు డిఏఎన్ రాజు సూచనలతో గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలన్న నినాదంతో అభివృద్ధి పనులు ప్రారంభించామని చుక్క ఆదిరెడ్డి తెలిపారు. దీనిలో భాగంగా అమనాం జాతీయ రహదారి నుండి ఊర్లో వరకు రెండున్నర కిలోమీటర్లు ముళ్లతుప్పలను తొలగించి రహదారిని శుభ్రం చేశామన్నారు. సర్పంచ్ ఏళ్ల తరబడి అందుబాటులో ఉండడం లేదన్నారు. సర్పంచ్, ఎంపీటీసీ తీసుకోవాల్సిన బాధ్యతను కూటమి నెరవేరుస్తోందన్నారు. గ్రామంలో ప్రజలు గెలిచిన సర్పంచ్ ఎంపీటీసీలను వదిలేసి మమ్మల్ని సమస్యలు పరిష్కరించాలని అడుగుతున్నారన్నారు. కూటమి ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో తెదేపా నాయకులు మరగడ రఘురాం రెడ్డి, కంభపు శివకుమార్, అలమండ మంగరాజు, దాసరి సూరిబాబు, బార రాంబాబు, కడారి బంగారయ్య, బోర గురు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



**గాజువాక, జూలై 14, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 77 వార్డు అప్పికొండ గ్రామంలో శ్రీ సోమేశ్వర స్వామి యూత్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన కూటమి సీనియర్ ప్రధాన కార్యదర్శి గరికిన మహేష్ పాల్గొని కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గ్రామ యూత్ సభ్యులు మానవత్వంతో ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి మంచి సహాయ కార్యక్రమాలు మరిన్ని చేస్తూ ఉండాలని మా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచి ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా విజయ బాటలో నడిపించిన శ్రీ సోమేశ్వర స్వామి యూత్ కమిటీ లీడర్ మైలపల్లి కమలహాసన్ తన బృంద సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి కమలహాసన్, సూరడ కొండయ్య, అర్జిల్లి కోదండరావు, జి.మహేష్, ముత్తి వీర్రాజు, ఎం సోము నాయుడు, చోడిపల్లి రఘువరుణ్, అర్జీల్లి కొండలరావు, చోడిపల్లి కొండలరావు, చేపల బండి బాబు,గరికిన నూకరాజు ,గరికిన తాతారావు, చోడిపల్లి ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

## కావ్యాకు ఎమ్మెల్యే వంశీకృష్ణ అభినందనలు



**ఆరిలోవ, జూలై 14, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ , 12 వ వార్డు చినగదిలి ప్రాంతానికి చెందిన జిబ్బిడి కావ్య ఇంటర్మీడియట్ లో మంచి ఫలితాలు సాధించి ఈ ప్రాంతంలో అగ్రగామిగా నిలవడంతో పాటు పంజాబ్ ఐఐటీలో మంచి పోటి వున్న ఎయిర్ స్పేస్ ఇంజనీరింగ్ సీటును సాధించి అందరు మన్ననలు అందుకుంది. మద్దిలపాలెం ఎస్. వి. కే జూనియర్ కాలేజీలో చదువుకున్న కావ్య ఐఐటీలో సీట్ సాధించినందుకు గాను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదివారం ఆమెను,తల్లితండ్రులను అభినందించారు.

## విశాఖలో హెచ్‌పీసీఎల్ 'బీచ్ క్లీనింగ్'

### ప్లకార్డులు ప్రదర్శించి వాకథాన్, ప్రతిజ్ఞ




**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** విశాఖ బీచ్‌లో హెచ్‌పీసీఎల్ సంస్థ ఆదివారం 'స్వచ్ఛతా పక్వాడా-2024' పేరిట నిర్వహించిన కార్యక్రమానికి భారీ స్పందన లభించింది. వాకథాన్ నిర్వహించి నగర ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతా వాకథాన్‌ను హెచ్‌పీసీఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (స్పెషల్ ప్రాజెక్ట్స్) ఎన్.బాలదండయుతపాణి, సి. మురళీకృష్ణ (డీజీఎం సేల్స్), ప్రత్తి శ్రీనివాస్ (డీజీఎం రీజియన్)తో పాటు ఇతర సీనియర్ల సమక్షంలో జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో దక్షిణ ఎల్‌పీజీ జోన్, ఇతర ఎస్‌బీయూలతో పాటు హెచ్‌పీసీఎల్ ఉద్యోగులు, ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, డెలివరీ సిబ్బంది, మిలీనియం అవుట్‌లెట్‌ల డెలివరీ సిబ్బంది సుమారు 250మంది బీచ్‌రోడ్డులోని కాళీమాత ఆలయం దగ్గర స్వచ్ఛతా సమావేశం ఏర్పాటు చేశారు. వీరందరితోనూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ కూడా చేయించారు. వాకథాన్ సమయంలో ప్లకార్డులు ప్రదర్శించి స్వచ్ఛతా నినాదాలు చేశారు. బీచ్ పరిసరాల్లో దాదాపు 6బ్యాగుల సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సేకరించి, వ్యర్థాల్ని పారబోశారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల స్థలాలపై ల్యాండ్ మాఫియా కన్ను

### న్యాయం కోసం రిటైర్డ్, పనిచేస్తున్న ఉద్యోగులు ఆందోళన

**తగరపువలస, జూలై 14, మేజర్‌న్యూస్:** 20 సంవత్సరాల క్రితం భూమి కొనుగోలు చేసి లే అవుట్ వేసుకున్న రిటైర్డ్, ప్రభుత్వ ఉద్యోగులు స్థలాలపై ల్యాండ్ మ్యాపీయా కన్ను వేసింది. 40 మంది రిటైర్డ్, ప్రభుత్వ ఉద్యోగులు స్థలాలు తమవని ల్యాండ్ మ్యాపీయా దౌర్జన్యానికి దిగింది. బాధితుల్లో రిటైర్డ్ ఎమ్మార్వో ఉండడం విశేషం. వల్లందపేట సర్వే నెంబరు 40/2లో రెండు ఎకరాలు స్థలం విశాఖపట్నం కనకదుర్గ నర్సింగ్ హెూమ్ కు చెందిన సుభాషిని 1990లో ల్యాండ్ కొనుగోలుచేసి 2004 లో రిటైర్డ్ , ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయించారు. 40 మంది రిటైర్డ్, ప్రభుత్వ ఉద్యోగులు లేఅవుట్ వేసుకుని నాలుగు నుంచి ఆరు సెంట్లు వరకు కొనుగోలు చేసుకుని పునాదులు, గృహం నిర్మించడం జరిగింది. 1990లో భూమి కొనుగోలు చేసి అందులో టేక్ చెట్లు వెయ్యడం జరిగింది. చెట్లు హుదూద్ తుపానుకు పడిపోవడంతో ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. సర్వే నెంబరు లో స్థలాలదారులకు బ్యాంకు రుణాలు సైతం మంజూరు చేశారు. ఇంతకాలం తరువాత ఎప్పుడో 1990లో భూమి అమ్మేసిన వారసులు బర్ల సోములు, బర్ల రాంబాబు, బర్ల రాజు, బర్ల రమణ లే అవుట్ లో రోడ్డు వేస్తుండగా స్థలం మాదని అడ్డుకోవడం జరిగింది. స్థలాలు కొనుగోలు చేసుకున్న రిటైర్డ్



ఎమ్మార్వో కృష్ణారావు, టీచర్ ఎమ్. వి. ఎస్. ఎస్. శ్రీనివాసరావు, చంద్రశేఖర్, కె. రమేష్ రెడ్డి, మద్దుల సన్యాసిశెట్టి తదితరులు పోలీసులకు, ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశారు. భూమి తనదని చెప్పిన వారి దగ్గర స్థలాలకు సంబంధించిన ఎటువంటి కాగితాలు లేవని బాధితులు చెప్పారు. డబ్బులు డిమాండ్ చేస్తున్నారని బాధ్యతలు చెప్పారు. ల్యాండ్ కు సంబంధించి పూర్తి రికార్డులు బాధితులు చూపించారు. ఎమ్మార్వో స్థల పరిశీలనకు ఆర్. ఐ. ని పంపగా ఆయన స్థలం పరిశీలించి బాధితుల స్థలంగా చెప్పారు. ఇలా దౌర్జన్యం చేసిన వారిపై పోలీసులు పరంగా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## వైసీపీ నాయకుల అండదండలతో నడుస్తున్న

## అక్రమ గ్రావెల్ క్వారీలపై చర్యలు తీసుకోవాలి

### జనసేన పార్టీ నాయకుడు బుగిడి రామగోవిందరావు



**పరవాడ, జూలై 14, మేజర్‌న్యూస్:** మండలంలో గత నాలుగేళ్ల నుండి వైసిపి నాయకుల అండదండలతో నడుస్తున్న అక్రమ గ్రావెల్ క్వారీలపై తక్షణమే రెవెన్యూ, గనుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు బుగిడి గోవిందరావు అన్నారు. ఆదివారం ఒక ప్రకటన ఒక పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదముషిడివాడ, ఈ.బోణంగి, పరవాడ రెవెన్యూ పరిధిల్లో నడుస్తున్న గ్రావెల్ క్వారీల్లోని జరుగుతున్న అవినీతిని అధికారులు అరికట్టాలి. కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు కొల్లగొట్టి వైసిపి నాయకులు చేసిన దందా ప్రజలు గమనించారు. కనుకనే వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడి కూటమికి పట్టం కట్టారు. కూటమి ప్రభుత్వంలో అవినీతికి తావు లేదు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అక్రమ గ్రావెల్ దందాలు నర్వహించిన వైసిపి నాయకులు ఇప్పుడు నీతి కబుర్లు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. ముఖ్యంగా పెదముషిడివాడ పంచాయతీ ప్రభుత్వ భూముల్లో గత ఐదేళ్లలో ఎంత గ్రావెల్ తరలించారో గనుల శాఖ విచారణ జరిపి వాస్తవాలు ప్రజల ముందు ఉంచాలని తాను గనులు శాఖ అధికారులు కోరుతున్నానని అన్నారు.

పరవాడ తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న క్వారీలో మైనింగ్ బిల్లులు లేకుండా గత ఐదు సంవత్సరాల నుండి చేస్తున్న అక్రమ గ్రావెల్ దందాపై తక్షణమే విచారణ చేపట్టాలి. వైసిపి ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుని పేరు చెప్పి ఈ బొనంగి రెవెన్యూ పరిధిలో ఏపీఐఐసీ భూముల్లో అనధికారికంగా అనుమతుల పొందటం వైసిపి నాయకులకే చెల్లిందని అన్నారు. వీటన్నిటిపై గనుల శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పోలియో రహిత సమాజ నిర్మాణంలో 'రోటరీ'

### క్లబ్‌ల సేవలు అమోఘమన్న డిస్ట్రిక్ట్ గవర్నర్ రవి వడ్లమాని

**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** పోలియో రహిత సమాజ నిర్మాణంలో రోటరీ క్లబ్‌ల సేవలు అమోఘమని ఆ క్లబ్ తొలి అత్యుత్తమ డిస్ట్రిక్ట్ గవర్నర్ రవి వడ్లమాని కొనియాడారు. తమ బ్లడ్ బ్యాంక్స్‌తో ప్రాణాలు పోస్తున్నామని, 80శాతం రాయితీతో డయోగ్నసిస్ సెంటర్లలో రక్త పరీక్షలు, అంబులెన్స్ ఏర్పాటు చేసి ఉచిత శస్త్ర చికిత్సలూ నిర్వహిస్తున్నామన్నారు. నగరంలోని ఓ హెూటల్‌లో ఆదివారం రోటరీ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్-3020, క్లబ్%-%31018, రోటరీ క్లబ్, విశాఖ పోర్టు సిటీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ప్రమాణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ 2022లో తుపాన్ సమయంలోనూ వెయ్యి సైకిళ్లు, మరో వెయ్యి కుట్టు మిషన్లు, వెయ్యిమంది దివ్యాంగులకు వీల్ చైర్స్ అందజేశామని గుర్తు చేశారు. ఇదిలా ఉంటే కొత్త కార్యవర్గంలో డిస్ట్రిక్ట్ గవర్నర్‌గా డా.ఎం.వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్‌గా ఎ.ధర్మసాయి, అధ్యక్షునిగా కేవీ రమణ, కార్యదర్శిగా కైలాష్ అగర్వాల్ తదితరులు ప్రమాణం చేశారు. రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి ఎన్.ఎస్.ఎన్.రాజు తదితరులు గతేడాది చేపట్టిన కార్యక్రమాల్ని దృశ్య రూపకంలో వివరించారు. ముఖ్య అతిథితో పాటు రోటరీ క్లబ్ మేజర్ డోనర్, పూర్వ




అధ్యక్షులు, ఏసీఎన్ టెక్నాలజీస్ చైర్మన్ కమల్ బైడ్ సేవల్ని కొనియాడి, సత్కరించారు. అనంతరం 9నెలల వ్యవధిలో జాతీయ, అంతర్జాతీయంగా 13 స్వర్ణ, రజిత, కాంస్య పతకాల్ని సాధించిన విశాఖ అథ్లెట్ దువ్వూరి సరోజినీని సత్కరించి, నగదు పురస్కారాన్ని అందజేశారు. చెన్నా ప్రవల్లిక తన నృత్యంతో అందర్నీ అలరించింది.

## విశాఖలో స్థలమిప్పించండి.. సేవ చేస్తాం!

### ప్రభుత్వానికి అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ విజ్ఞప్తి



**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా 54రాష్ట్రాల్లో 22వేల బ్రాంచీలతో అనేక సేవలందిస్తున్న అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్‌కు విశాఖలో స్థలం కేటాయిస్తే తమ సేవా కార్యక్రమాల్ని మరింత విస్తృతం చేస్తామని ఆ సంఘం నేతలు విజ్ఞప్తి చేశారు. తమ దేవుడు అగ్రసేన్ మహారాజ్ ఆశీర్వాదం మేరకు తమ సంపాదనలో కొంతమొత్తాన్ని సేవలందిచేందుకు కేటాయిస్తున్నట్టు తెలిపారు. విశాఖలో ఇప్పటికే వీల్‌చైర్ల అందజేత వంటి ఎన్నో కార్యక్రమాల్ని చేపట్టినట్టు గుర్తు చేశారు. ఏపీలో నూతన కార్యవర్గం చేపట్టనున్న అనేక కార్యక్రమాల్ని వివరించేందుకు నేతలు ఆదివారం ఓ హెూటల్‌లో సమావేశాన్ని నిర్వహించి మీడియాతో మాట్లాడారు. సంఘం జాతీయ అధ్యక్షులు గోపాల్ శరణ్ గార్గ్ మాట్లాడుతూ ధల్లీ సమీపంలోని పదెకరాల్లో 108అడుగుల ఎత్తు, 108అడుగుల వెడల్పు, 108అడుగుల పొడవుతో సుమారు రూ.500కోట్ల ఖర్చుతో మహాలక్ష్మి శక్తి పీఠాన్ని నిర్మిస్తున్నామని, వచ్చే ఏడాదికి తొలిదశ పూర్తవుతుందని తెలిపారు. తమ సంఘం ఏర్పడి వచ్చే ఏడాదికి 50ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. ఏపీలో తమ శాఖ కార్యవర్గం బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణంలో ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శి గోపాల్ గోయల్, దక్షిణ భారత కార్యదర్శి చాంద్‌మాల్ అగర్వాల్, నిర్వాహఖ కార్యదర్శి శశికాంత్ అగర్వాల్, అధికార ప్రతినిధి అశోక్ బన్సాల్ తదితరులతో కలిసి సమావేశం నిర్వహించారు. హిందూ ధర్మం, సంక్షేమం, మానవ కల్యాణం, శాంతి స్థాపనకు తమ సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

14భాషల్లో తమ దైవం గొప్పతనాన్ని పుస్తకంగా ఆవిష్కరించామన్నారు. తమ దేవుడి పేరిట జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్ట్, పాఠ్యాంశాల ముద్రణ జరుగుతున్నాయని, అందుకు కేంద్రం సహకరిస్తోందని, ఏపీ ప్రభుత్వం కూడా సహకరించాలని ఆ సంఘం ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ఏపీ అధ్యక్షులు వినీత్ లోహియా, కార్యదర్శి దీపక్ కన్సారియా, కోశాధికారి సంజయ్ కుమార్ టిక్మణి, ప్యాట్రన్ సుమన్ ప్రకాశ్ సరోగియా, పీకే గుప్తా, పవన్ కుమార్ కన్సారియా, విజయ్ గుప్తా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్స్‌గా బిజేందర్ గుప్తా, బాబూలాల్ పొద్దర్, ఓ ప్రకాశ్ అగర్వాల్, మనోజ్ కుమార్ గుప్తా, సంయుక్త కార్యదర్శులు అరుణ్ అగర్వాల్, గిరిధారీ లాల్ అగర్వాల్, అశోక్ కుమార్ అగర్వాల్, సుభాష్ చాంద్ గుప్తా, సంయుక్త కోశాధికారిగా సంజయ్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టారు.

## రామాయణం పై వ్యాఖ్యాన గ్రంథ ఆవిష్కరణ

**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** విశాఖ సాహితి ఆధ్వర్యంలో ఆచార్య కోలవెన్ను మలయవాసిని చే రచించబడి, తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే ముద్రించబడిన మొల్ల రామాయణ పరిమళ వ్యాఖ్య అనే గ్రంథము ఆవిష్కరణ ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఈదర పెదవీర్రాజు లలితా పీఠంలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడిన ఎందరో కవులలో రచయిత్రి మొల్ల కూడా ఒకరిని, ఒక మహిళ అయి కూడా ఆనాటి పురుషాధిక్య సమాజంలో రామాయణాన్ని రచించడం అనేది చాలా సాహసోపేతమైన చర్యని పేర్కొన్నారు. గ్రంథ రచయిత ఆచార్య కోలవెన్ను మలయవాసిని మాట్లాడుతూ మహిళలలో



మొట్టమొదటి రచయిత్రిగా మొల్ల రామాయణాన్ని చాలా సంక్షిప్తంగా, సరళంగా రచించారని, అటువంటి గ్రంథానికి వ్యాఖ్యాన గ్రంథం ఉండాలన్న సంకల్పంతోనే ఈ రచనకు పూనుకున్నానని, ఈ గ్రంథాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారు ముద్రించడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. విశాఖ సాహితీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కందాళ కనకమహాలక్ష్మి అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ఆచార్య వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి పాల్గొనగా, ప్రముఖ రచయిత డాక్టర్ డి.వి. సూర్యారావు గ్రంథ సమీక్ష నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి శంకర్ నీలు భాగవతుల సభ్యులు గండికోట విశ్వనాథం, అన్నవరపు శ్రీనివాసరావు, సాయిబాల, ఏ.వి. జోగారావు, చప్పా సూర్యనారాయణ మరియు అనేకమంది సాహితీ ప్రియులు పాల్గొన్నారు .

## శ్రీవారి ఆలయంలో 17న తొలి ఏకాదశి పూజోత్సవాలు



**గాజువాక, జూలై 14, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87వ వార్డు లక్ష్మీపురంలో గల కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఈ నెల 17న తొలి ఏకాదశి సందర్భంగా విశేష పూజలు నిర్వహించనున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఆలయంలో జరిగిన సమావేశంలో ప్రతినిధులు మాట్లాడుతూ స్వామి వారికి నిత్యం విశేష పూజలు నిర్వహించటం జరుగుతుందన్నారు. తొలి ఏకాదశి సందర్భంగా శ్రీవారి కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. శ్రీవారి కళ్యాణ నిమిత్తం ధన, వస్తు రూపేన ఇవ్వాలన్నారు. కళ్యాణోత్సవంకు అందరూ ఆహ్వానితులేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో బి.అశోక్‌రాజు, ఎ.సుబ్బరాజు, కృష్ణ రాజు, శివరామమూర్తి, బి.వరహాలబాబు, వీర్రాజు, గంగవరం గోపి పాల్గొన్నారు.

## హోంమంత్రి అనితను కలిసిన రతన్‌కాంత్



**విశాఖపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితను విశాఖ పార్లమెంటరీ టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎన్.రతన్ కాంత్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎంవీపీ కాలనీలోని ఆమె స్వగృహంలో కలుసుకుని పుష్పగుచ్ఛమిచ్చి అభినందించారు. ఆమె మరిన్ని పదవుల్ని అలంకరించాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం తమపై అనేక అక్రమ కేసులు నమోదు చేయించిందని చెప్పడంతో స్పందించిన అనిత ఆ కేసులన్నీ చట్టబద్ధంగా తొలగిపోతాయని హామీ ఇచ్చినట్టు రతన్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## భీమిలి ప్రభుత్వ హై స్కూల్ పందేలు ఉత్సవాలు కమిటీ ఎన్నిక



**భీమునిపట్నం, జూలై 14, మేజర్‌న్యూస్:** భీమిలి ప్రభుత్వ హై స్కూల్ వంద సంవత్సరాలు ఉత్సవాలు కమిటీ నియమకం జరిగింది. ఆదివారం భీమిలి ప్రభుత్వ హై స్కూల్ లో వంద ఏళ్ళ ఉత్సవాల నిర్వహణకు సమాసమైన పూర్వ విద్యార్థులు కమిటీ నియమకం చేసి ఆమోదించారు. కమిటీ అధ్యక్షుడిగా గాడు అప్పలనాయుడు, కార్యదర్శిగా మైలపల్లి లక్ష్మణ రావు, కోశాధికారిగా పూసర్ల శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా బొండా బాలాజీ, ఉపాధ్యక్షులుగా కోట మల్లికార్జునరావు, ఎమ్. వి. పార్వతీశం, కె. ముత్యాలరావు, జాయింట్ సెక్రటరీలుగా టి. భీమారావు, సి. హెచ్. సత్య రాజులు, కమిటీ సభ్యులుగా అత్తిలి సత్యనారాయణ, ఎల్. ఆదినారాయణ, కె. సన్యాసి నాయుడు, చిలక రమణ, పి. నర్సింగ రావు, ఎ. రాజారావు, వై. హరి, డి. అప్పారావు, డి. ఆనంద రావు, వి. నర్సింగరావు, జి. రాము, పి. రంగధామారావు. ఈ సమావేశ%శీ%లో అధ్యక్షుడు గాడు అప్పలనాయుడు మాట్లాడుతూ వివిధ కమిటీ ఏర్పాటు చేసి భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సమక్షంలో ఉత్సవాల తేదీ నిర్ణయిస్తామని చెప్పారు. అందరి సహకారంతో వందేళ్ళ పండగ ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ఎమ్. వి. పార్వతీశం, అవనాపు అప్పలనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రమణ పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన విద్యార్థులు ఉపాధ్యాయులు



**అనందపురం, జూలై 14, మేజర్‌న్యూస్:** ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల క్రీడా మైదానంలో చుట్టూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు ప్రతిరోజు ఉదయం అనేకమంది విద్యార్థులు యువకులు వృద్ధులు వాకింగ్ వివిధ రకాల వ్యాయామలు చేస్తుంటారు కొండ ప్రాంతం కావడంతో వర్షాకాలం సైతం ఇక్కడ వ్యాయామం చేయడానికి ఎంతో అణువుగా ఉంటుంది పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రసాద్ రావు ఈ మైదానం కొరకు ఎంతో కృషి చేస్తున్నారు వీరికి పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.వి.ఆర్ పట్నాయక్, ఉపాధ్యాయులు ముత్యాల నాయుడు, భాస్కరరావు, సత్యనారాయణ,రాజు మహేష్ తదితర ఉపాధ్యాయులు సహాయపడుతూ క్రీడా మైదానాన్ని కొరకు సహకరిస్తున్నారు అనందపురం గ్రామానికి చెందిన దాత కొట్టాడ సత్యమూర్తి ఆర్థిక సహాయంతో మొక్కలను సమకూర్చి క్రీడా మైదానం చుట్టూ వేప, బాదం తదితరు , మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు కె.వి.ఆర్ పట్నాయక్ ఉపాధ్యాయులు ముత్యాల నాయుడు, భాస్కర్ రావు సత్యనారాయణ, రాజు ఉమా మహేష్, పిఈటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచార యత్నానికి గురైన

### చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై జనసేన ఆరా



**విజయనగరం కలెక్టరేట్, జూలై 14, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం, రామభద్రపురం మండలం పరిధిలో అభం శుభం తెలియని ఆరునెలల చిన్నారిపై ఓ కిరాతకుడు అత్యాచార యత్నం చేసిన సంఘటనపై జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ బాబు పాలూరు మరియు విజయనగరం జిల్లా నాయకులు శ్రీ మిడతాన రవి కుమార్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే స్పందించి కిరాతకుడుని అరెస్ట్ చేసి, చిన్నారికి వైద్య సదుపాయాలను అందించిన పోలీసు మరియు అధికార యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈరోజు విజయనగరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి ఆరోగ్య పరిస్థితి పై ఘోషాసుపత్రి వైద్యులు, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను శ్రీ బాబు పాలూరు వాకబు చేసి చిన్నారి యొక్క తల్లికి చిన్నారి సదుపాయం నిమిత్తం కొంత ఆర్థిక సాయాన్ని అందజేసారు. ఈ దుర్ఘటనకు పాల్పడిన నిందితుడిపై ప్రభుత్వం తప్పకుండా తగు కఠిన చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే జిల్లాకి చెందిన మంత్రులు కొండపల్లి శ్రీనివాస్ శ్రీమతి గుమ్మడి సంధ్యారాణి మరియు ఎం.ఎల్.ఏ లు శ్రీ బేబీ నాయన , అతిథి గజపతిరాజు ,బాధిత కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూనే చిన్నారి ఆరోగ్యం విషయంలో మాత్రం ప్రభుత్వ యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. బొబ్బిలి నియోజకవర్గం, మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, బవిరెడ్డి మహేష్, బొండాడ గణేష్, సాయి ఉన్నారు.